


16వ పేజీలో..

## నాణ్యమైన విత్తనాన్ని సకాలంలో అందించడంలో డీలర్ల పాత్ర ముఖ్యమైనది

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 18, మే 2025 | 16 పేజీలు




16వ పేజీలో..

## సీఎంఆర్ బియ్యన్ని డెలివరీ చేసి జిల్లాను అగ్ర స్థానంలో ఉంచాలి

రెవెన్యూ అదనపు కలెక్టర్ జి .వీరారెడ్డి

భువనగిరి, మే 17 ప్రభాతవార్త: సీఎంఆర్ బియ్యం డెలివరీ వేగవంతం చేసి జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలనిజిల్లా అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి రైస్ మిల్లర్లకు సూచించారు. శనివారం జిల్లాలో కలెక్టర్ కార్యాలయంతో ఎఫ్సీఐ అధికారులు, సివిల్ సప్లై అధికారులు,రైస్ మిల్లర్ల సమావేశంలో అదనపు కలెక్టర్ సిఎంఆర్ రైస్ ధాన్యం సేకరణ వంటి పలు అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం సేకరముమ్మరంగా జరుగుతున్నందున అదే స్థాయిలో మిల్లర్లు కూడా సీఎంఆర్ అందజేయడంలో తగిన పాత్రపోషించాలన్నారు. జిల్లా లో మిల్లర్లు



నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్

తనిఖీలు చేయనున్న టాస్క్ ఫోర్స్

రాష్ట్ర సరిహద్దుల్లో గట్టి నిఘా

జీలుగ, జనుము, పిల్లి పెసర విత్తనాల కేటాయింపు

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 104 విత్తనాల విక్రయ కేంద్రాలు

50శాతం రాయితీపై విత్తనాల సరఫరాకు ధరల నిర్ణయం

# అక్రమ దందాపై.. అప్రమత్తం

## నకిలీ విత్తనాలు, ఎరువులపై నిఘా

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

వానాకాలం సీజన్ కొద్ది రోజుల్లో ప్రారంభం కానుంది. ఈనెల 27న ఋుతుపవనాలు రాష్ట్రాన్ని తాకుతాయని జూన్ 12 నాటికి రాష్ట్రమంతా రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. తీవ్ర ఎండల నేపథ్యంలో ఈసారి తొందరగానే రుతుపవనాలు రాష్ట్రాన్ని తాకుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే అక్కడక్కడ అకాల వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. వాతావరణం

# కబ్జా కోరల్లో.. చెరువులు

- గ్రామ, పట్టణాలలో సాగు, తాగునీటి కష్టాలు

- చెరువుల పూడిక ఈ వేసవిలో జరిగేనా ..

హుజూర్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 5 మండలాల్లో ఉన్న కాకతీయులు, నిజాం కాలంనాడు వ్యవసాయ సాగునీరు, తాగు నీటి అవసరాల కోసం నిరి ్మంచిన చెరువు లన్నీ కబ్జాలపాలై వాటి ఉనికి పూర్తిగా కనుమరుగవుతుంది. తెలంగాణ ప్రాంతంలో నిజాం పరిపాలన నుంచి స్వాతంత్ర్యం రాకముందు స్థానిక రాజులు, పాలకులు ఈ ప్రాంతంలో గ్రామీణ ప్రజల అవసరాల కోసం ఎంతో

6వ పేజీలో..



పట్టుకున్న రేషన్ బియ్యం పక్కదారి

దారి మళ్లిన బియ్యం విలువ సుమారుగా రూ.10 లక్షల

సహ ఉద్యోగినే బురిడి కొట్టించిన ఘనుడు

కూపీ లాగిన విజిలెన్స్ శాఖ

అక్రమార్కులపై కన్నెర్ర జెస్తున్న జిల్లా కలెక్టర్

సివిల్ సప్లై శాఖకే మచ్చ తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేసిన మేనేజర్

సస్పెన్షన్‌కు సివిల్ సప్లై కమిషనర్‌కు సిఫారస్



**భువనగిరి, ప్రభాతవార్త :** సివిల్ సప్లై శాఖ ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించి ఏకంగా మండల స్థాయి గోదాంలోనే సుమారుగా రూ.10 లక్షల విలువచేసే రేషన్ బియ్యంను పక్కదారి పట్టించిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లో వెళ్లితే యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాంలో ఇంచార్జీగా విధులు నిర్వహించే అధికారే పక్కదారి పట్టిస్తూ అధికారులకు రెడ్ హాండ్‌గా దొరికిన పిడిఎస్ బియ్యంను గోదాంల్లో నిల్వ చేశారు. గోదాం ఇంచార్జీ అధికారులకు తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా సీజ్ చేసిన సుమారు 190 క్వీంటాళ్ల రేషన్ బియ్యంతో పాటు 57 క్వీంటాళ్ల దొడ్డు బియ్యం, 16 క్వీంటాళ్ల సన్నబియ్యంను మూడో కంటికి తెలియకుండా దారి మళ్లించారు.

# సివిల్ సప్లయ్ గోదాంలో బియ్యం.. గోల్‌మాల్

అధికారుల కళ్లు కప్పి గోదాం నుంచి బియ్యంను మాయం చేసిన గోదాం ఇంచార్జీ ఆలేరు నుంచి చౌటుప్పల్‌కు బదిలీ అయ్యారు. ఇదే గోదాం ఇంచార్జీ ఆలేరు సివిల్ సప్లై గోదాంలో మాయమైన రూ.10 లక్షల విలువచేసే బియ్యం నిల్వలను దొరకకుండా రామన్నపేట నుంచి ఆలేరు సివిల్ సప్లై గోదాంకు బదిలీపై వచ్చిన అధికారికి అంతా సక్రమంగా ముందని చార్జీ అప్పగించడం గమనార్హం. బియ్యం మాయమైన విషయం జిల్లా సివిల్ సప్లై శాఖకు చేరడంతో ఆ శాఖా మేనేజర్ ప్రత్యేక దృష్టి సారించి అక్రమార్కుడి బండారాన్ని కూపీ లాగే

# అక్రమ దందాపై అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి..)

చల్లబడుతూ వస్తుంది. దీంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. వ్యవసాయ పనులకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుకొని అదునులో వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభించే దిశగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కూడా వానాకాలం పంటల సాగు వివరాలను సిద్ధం చేసుకున్నారు. ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు ఈ వానాకాలంలో సాగు చేస్తారో కార్యాచరణను రూపొందించారు. అందుకు అనుగుణంగానే విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టారు. సీజన్ ప్రారంభమైందంటే మార్కెట్లోకి నకిలీ విత్తనాలు దర్శనమిస్తుంటాయి. ప్రతి సంవత్సరం ఈ తంతు జరుగుతూనే ఉంది. అక్కడక్కడ నకిలీ విత్తనాలు పట్టుబడటం కేసులు నమోదు చేయడం జరుగుతూ వస్తుంది. వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులు కమిటీగా ఏర్పడి ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం సర్వసాధారణం. విత్తనాలను అమ్మే దుకాణాలను సైతం సందర్శించి తనిఖీలు నిర్వహిస్తూ నకిలీ విత్తనాలు అమ్మకుండా అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే ఈనెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంబంధిత శాఖ ఉన్నత అధికారులతో ఎరువులు, విత్తనాలపై సమీక్ష సమావేశం హైదరాబాదులో నిర్వహించి పలు సూచనలు చేశారు. నకిలీ ఎరువులు విత్తనాలు విషయంలో ఆయా జిల్లాల కలెక్టర్లు పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు నకిలీ విత్తనాలు ఎరువులపై నిఘా పెట్టారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ కమిటీగా ఏర్పడి దాడులు నిర్వహించనున్నారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దుల్లో నిఘా కట్టుదిట్టం చేయనున్నారు. పక్క రాష్ట్రాల నుండి తెలంగాణలోకి నకిలీ విత్తనాలు ఎరువులు రాకుండా ఉండేందుకు నియంత్రణ చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఈసారి అన్ని కంపెనీల విత్తనాలు ఎరువులు సరిపడా అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కొరత లేకుండా రైతుల నుంచి వ్యతిరేకత రాకుండా ముందస్తు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఇక రైతులతో, ఎరువుల దుకాణాల డీలర్లతో సమావేశాలు నిర్వహించి నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో అవగాహన కల్పించనున్నారు. నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని ప్యాకెట్లు తప్ప విడి విత్తనాలు కొనవద్దని విత్తనాలను కొనుగోలు చేసుకున్నప్పుడు దుకాణదారుల నుండి రసీదులు తప్పకుండా తీసుకోవాలని పంట సమయం ముగిసేంతవరకు ఖాళీ ప్యాకెట్లను భద్రపరుచుకోవాలని ఈ సమావేశాల్లో రైతులకు అధికారులు సూచించనున్నారు. రైతు వేదికలలో సమావేశాలు రైతులతో ఏర్పాటుచేసి వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాల విషయంలో తగిన సూచనలు సలహాలు ఇవ్వనున్నారు. కల్తీ విత్తనాలను ఎవరు అమ్ముతున్నారు, ఎక్కడ నిల్వలు ఉన్నాయి తదితర వివరాలను అధికారులు సేకరించి సమాచారాన్ని తెలుసుకొని దాడులు జరిపి పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వము ఆదేశించడంతో అధికారులు అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టారు. రైతు భరోసా పథకం అమలులో భాగంగా ఈ వానాకాలం ఎన్ని నిధులు అవసరము అధికారులు నివేదికలను తయారు చేస్తున్నారు. ఎంతమంది రైతులకు అర్హత ఉంది, ఎన్ని నిధులు కేటాయించాలి తదితర వివరాల సేకరణలో అధికారులు నిమగ్నమయ్యారు. పంటల బీమా పథకం కూడా సక్రమంగా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల విషయంలో ఉక్కు పాదం మోపేందుకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇక టాస్క్ ఫోర్స్ కమిటీలు దాడులు చేయనున్నారు. సమగ్ర సమాచారాన్ని తెలుసుకొని అందుకు అనుగుణంగా వ్యవహరించనున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామాలు, నల్లగొండ జిల్లాలో 868 గ్రామాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామాలు ఉన్నాయి. ఎరువుల , విత్తనాలు అమ్మే దుకాణాలు మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కూడా ఉన్నాయి. లైసెన్సు కలిగిన దుకాణాలలో మాత్రమే వీటిని అమ్మాల్సి ఉంటుంది. వ్యవసాయ శాఖ అధికారుల అనుమతితో అమ్మాలి. నిబంధనలను అతిక్రమించి అమ్మితే చర్యలు చట్టపరంగా తీసుకునేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీలు వెనకాడవు. ఇది ఇలా ఉండగా వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభంలో భాగంగా పలుచోట్ల రైతులు దుక్కులు దున్నటం ప్రారంభించారు. ముందుగా జీలుగు విత్తనాలు వ్యవసాయ భూముల్లో చల్లుతారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జీలుగు విత్తనాలను వ్యవసాయ శాఖ అధికారులు కేటాయించారు. రైతులకు పంపిణీ చేయాల్సి ఉంది. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ముందుగా రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. జీలుగు విత్తనాలను ఇప్పటికే పంజాబ్, ఢిల్లీ, హర్యాన రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకున్నారు. జనుములను ఆంధ్రప్రదేశ్లోని కర్నూలు జిల్లా తో పాటు తెలంగాణలోని సిద్దిపేట నుంచి తెప్పించారు. పెల్లి పెసరలు ఎక్కువగా సిద్దిపేట నుంచి తెప్పిస్తుంటారు. విత్తనాభివృద్ధి సంస్థ ఈ విత్తనాలను ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అన్ని మండలాలకు పంపిణీ చేయనున్నారు. పచ్చి రొట్టె విత్తనాలను 50 శాతం రాయితీ పై సరఫరా చేస్తారు. రైతులు విపరీతంగా యూరియా వాడుతుండడంతో వినియోగం తగ్గించేందుకు గాను ప్రభుత్వము రాయితీపై పచ్చి రొట్టె విత్తనాలను అందజేస్తుంది. ఎకరంలో పది నుంచి 15 కేజీలు చల్లాల్సి ఉంటుంది. నెల రోజుల వ్యవధిలో ఏపుగా ఎదుగుతుంది. పూత దశకు రాగానే రైతులు పొలంలో కలియ దున్నుతారు. అనంతరము పాస్ఫరను చల్లితే మొక్కలు పూర్తిగా కూలిపోయి ఎకరాకు 10 క్వింటాళ్ల పచ్చి రొట్టె తయారవుతుందని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు. సూర్యాపేట జిల్లాకు 1500 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు కేటాయించారు. నల్లగొండ జిల్లాకు 3500 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు 620 జనుము విత్తనాలను కేటాయించారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు 1000 క్వింటాళ్ల జీలుగు విత్తనాలు 70 క్వింటాళ్లు జనుము విత్తనాలు కేటాయించారు. అంతేకాకుండా విత్తనాలను విక్రయించే కేంద్రాలను కూడా కేటాయించడం జరిగింది. సూర్యాపేట జిల్లాలో 31 కేంద్రాలు, నల్లగొండ జిల్లాలో 54 కేంద్రాలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 19 కేంద్రాలను కేటాయించారు. విత్తనాలకు ప్రభుత్వము ధరలను కూడా నిర్ణయించింది. 30 కేజీల జీలుగు సంచి అసలు ధర 4,275 రూపాయలు. రాయితీ 2,137 రూపాయలు. రైతు చెల్లించాల్సింది 2,137 రూపాయలు. జనుము 40 కేజీల సంచి 5,020 రూపాయలు అసలు ధర. 50 శాతం సబ్సిడీపై 2510 రూపాయలు రైతులు చెల్లిస్తే సరిపోతుంది. పిల్లి పెసర 20 కేజీల సంచి 4,110 రూపాయలు అసలు ధర. 50 శాతం సబ్సిడీపై 2,055 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. ఇక వరి విత్తనాలను కూడా అందుబాటులో ఉంచేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ధరలను నిర్ణయించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదునులోనే విత్తనాలను సరఫరా చేసి సకాలంలో వ్యవసాయ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నారు.



# మధిరలో భూగర్భ కేబుల్ వ్యవస్థతో విద్యుత్ సరఫరా

## డిప్యూటీ సీఎం

**మధిర మే 17 ప్రభాతవార్త**

మధిర నియోజకవర్గ కేంద్రంలో భూగర్భ కేబుల్ వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరా చేసే ప్రతిపాదనలకు అధికారులు సిద్ధం చేశారు. సుమారు రూ.40 కోట్ల అంచనా తో తయారుచేసిన ఈ ప్రతిపాదనలను శనివారం ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి తో పాటు జిల్లా యంత్రాంగం మధిర కు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేసింది. ఈ క్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో పలు అభివృద్ధి పనుల భూమి పూజలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క తన పర్యటనను ముగించుకొని హైదరాబాద్కు వెళ్ళవలసిన ఆయన మధిరకు చేరుకున్నారు. ముందస్తుగా డిప్యూటీ సీఎం మధిర పర్యటన షెడ్యూల్లో లేదు. ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డిని మధిరకు వెళ్లి పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిసింది. కాగా ఆయన భద్రాద్రి జిల్లా పర్యటన పూర్తిచేసుకుని మదిరకు చేరుకోవడం, భూగర్భ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించి ఆయన అధికారులకు సూచించిన విధంగా విద్యుత్ శాఖ అధికారులు తయారుచేసిన సుమారు రూ. 40 కోట్ల అంచనాతో 18 కిలోమీటర్ల 11 కెవి కేబుల్ వర్క్స్, 12 కిలోమీటర్లు ఎల్ టి కేబుల్ వర్క్స్ సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేశారు. దీనిలో భాగంగా మధిర పట్టణంలో ఆత్కూరు క్రాస్ రోడ్ నుండి నందిగామ బైపాస్ రోడ్డు వరకు అలాగే ఆర్ వి కాంప్లెక్స్ నుండి ఆర్టీసీబస్టాండ్ వరకు భూగర్భ కేబుల్స్ ద్వారా విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా నివేదికలు పొందుపరిచారు. ప్రతిపాదన యొక్క కూడిన ప్లాన్ మ్యాప్ ను నివేదికను ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు చూపి వివరాలను వెల్లడించారు. మ్యాప్ తో పాటు నివేదిక ప్రతిపాదనలు పరిశీలించిన డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు. అనంతరం సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మధిర పట్టణంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి డిప్యూటీ సీఎం సూచనల మేరకు అధికారులకు తగు సూచనలు సలహాలు సూచించారు. మధిర అండర్ గ్రౌండ్ కేబుల్ వ్యవస్థకు సంబంధించి ఇప్పటికే ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకోవడం జరిగిందని త్వరలోనే ఈ పనులకు సంబంధించి అనుమతులు మంజూరు కావడంతో పాటు పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నట్లు సిఎండి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఖమ్మం సర్కిల్ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసచారి, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ ఎస్ఈ రంజిత్ రెడ్డి, మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, విద్యుత్ శాఖ డిఇ లు శ్రీనివాసరావు, హీరాలాల్, ఏడీఈ లు అనురాధ, కిరణ్ చక్రవర్తి, నాగమల్లేశ్వరరావు లతోపాటు మధిర సబ్ డివిజన్ ఏఈ లు అనిల్ కుమార్, అనూష, మైథిలి, గణేష్ లు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై గోదాంలో బియ్యం గోల్‌మాల్

(మొదటి పేజీ తరువాయి..)



ప్రయత్నం చేశారు. ఇదే విషయంను అందుకున్న విజిలెన్స్ శాఖ నేరుగా రంగంలోకి దిగి వాస్తవంగా గోదాం నుంచి ఎన్ని క్వీంటాళ్ల బియ్యం ఎవ్వరి నిర్వాహకంతో దారి మల్లినాయో చిట్ట విప్పారు. మాయమైన బియ్యంకు సంబంధం లేని సహ ఉద్యోగికి బియ్యం నిల్వలు సక్రమంగా ఉన్నట్లు చార్జీ బాధ్యతలు అప్పగించిన వ్యవహారం జిల్లా కలెక్టర్‌కు తెలియడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సివిల్ సప్లై శాఖకే మచ్చ తెచ్చే తరహాలో వ్యవహారించిన సదరు ఉద్యోగిని సస్పెండ్ చేయాలంటే నేరుగా సివిల్ సప్లై శాఖ కమిషనర్‌కు సిఫారస్సు చేసినట్లు తెలిసింది. కాగా గత ప్రభుత్వ హాయాంలో రద్దు చేసిన గృహ నిర్మాణ శాఖలో పనిచేసిన సదరు అధికారి డిప్యూటేషన్‌పై సివిల్ సప్లై శాఖలో గోదాం ఇంచార్జిగా విధులు నిర్వహిస్తున్నారు. తాను ఎక్కడైతే విధులు నిర్వహించాడో అక్కద అతడిపై అనేక అవినీతి అరోపణలు లేకపోలేదు. ఇదిలా ఉండగా ఏప్రిల్ 1 నుంచి ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా దొడ్డి బియ్యంకు చెక్ పెడుతూ రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. రెండు నెలలు గడిచినా నేటికీ యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఐఎంజి పాంయిట్, రేషన్ డీలర్ల వద్ద సుమారుగా 958 మెట్రిక్ టన్నుల దొడ్డుబియ్యం నిల్వలు ఉన్నాయి. రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం నిల్వ చేసే సౌకర్యం లేదని, వీటిని వెంటనే స్వాదీనం చేసుకోవాలని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రూ.కోట్ల విలువచేసే రేషన్ బియ్యం నిల్వలు పక్కదారి పట్టకుండా ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి స్వాదీనం చేసుకుని ప్రభుత్వ ఆదాయానికి ఏ మేరకు సార్థకత చేకూర్చుతారో వేచి చూడాల్సిందే.

### సివిల్ సప్లై మేనేజర్ హరిక్రిష్ణ వివరణ..

ఇదే విషయంపై సివిల్ సప్లై జిల్లా మేనేజర్ హరిక్రిష్ణను వివరణ కోరగా ఆలేరు సివిల్ సప్లై గోదాంలో సుమారుగా రూ.10 లక్షల విలువచేసే రేషన్ బియ్యం మాయమైన విషయం వాస్తవమేనన్నారు. ప్రస్తుతం గోదాం ఇంచార్జిగా విధులు నిర్వహిస్తున్న అధికారికి ఏ సంబంధం లేదని, గతంలో గోదాం ఇంచార్జిగా పనిచేసి బదిలీ అయిన అచ్చయ్యనే ఇందుకు బాధ్యుడని తమ విచారణలో తేలిందన్నారు. దారి మల్లిన బియ్యంను రికవరీ చేయడంతో పాటు అతడిపై సస్పెన్షన్ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్‌కు జిల్లా కలెక్టర్ ద్వారా నివేధికలు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

# సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలి

## హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్

**హుజూర్ నగర్ రూరల్ ,మే 17 ,ప్రభాతవార్త:**



సకాలంలో వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్ అన్నారు .శనివారం బూరుగడ్డ శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు చేశారు. సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని లక్ష్మీనృసింహ స్వామిని కోరుకున్నట్లు చెప్పారు . ఈ సంధర్భంగా ఆలయ ఛైర్మన్ యరగాని గురవయ్య దంపతులను ఘనంఘా సన్మానించారు . ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు ప్రసాదాలు అందజేశారు

# దాడుల్లో స్వాధీన పరుచుకున్న సరుకెక్కడ...

-నాటు సారాను అరికట్టడంలో అభాసుపాలు
-అధికారుల చేతివాటంతో అక్రమార్కుల ఆగడాలు
- మండలంలో భారీ మొత్తంలో పటిక,బెల్లం స్వాధీనం
- మద్యవర్తుల ప్రమేయంతో బేరసారాలు
-భారీగా ముడుపులు దండుకుంటున్నట్టు ఆరోపణలు
-స్వాధీనపరుచుకున్న సరుకెక్కడని ప్రశ్నిస్తున్న ప్రజలు



చింతపల్లి,17మే,ప్రభాతవార్త: మద్యం నియంత్రణలో భాగంగా ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం నాటు సాచాను నిషేధించిన విషయం తెలిసిందే.నిషేధిత నాటు సారాను,దాని తయారీకి ఉపయోగించే నల్లబెల్లం,పటికను అరికట్టడానికి ప్రభుత్వ ఆదేశాలను చిత్తశుద్ధితో అమలు చేయడంలో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిటెడ్‌శాఖ పూర్తిగా విఫలమైందా అంటే అవుననే సమాధానం వస్తుంది.కాసులకు కక్కుర్తిపడి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నట్టు మండలంలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.వివరాల్లోకి వెళ్లితే..చింతపల్లి మండలంలోని బోటిమీదితండా చౌలతండా, జర్పులతండా, రోటిగడ్డ తండా,పాలెంతండా, ఎర్రమట్టి తండా, బోత్యతండాలలో ప్రత్యేకించి మాల్,చింతపల్లిలో కల్లు విక్రయాలతోపాటు నాటుసారా, మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నట్లు ఎక్సైజ్ అధికారుల దృష్టికి వెళ్లినా,ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది.కల్లు విక్రయాలలో గుల్ఫారం వంటి మత్తు పదార్థాలను అధిక మొత్తంలో వాడడంవల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు నిమ్మకు



నీరెత్తినట్లు ఉండటంపట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వింజమూరు, కురుమేడు,మాల్, చింతపల్లి గ్రామాలలో జోరుగా నల్లబెల్లం,పటిక విక్రయాలు సాగడమే ఇందుకు నిలువెత్తు నిదర్శనమని అంటున్నారు. శనివారం తాజాగా మండల కేంద్రంలో ఎక్సైజ్‌శాఖ అధికారులు పలు కిరాణా షాపులమీద దాడులు నిర్వహించి భారీ మొత్తంలో బెల్లం,పటిక స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.వెంటనే కొందరు మద్యవర్తులు రంగంలోకిదిగి ఎక్సైజ్ అధికారులకు భారీ మొత్తంలో ముడుపులు చెల్లించుకవొని సరుకులు తిరిగి తీసుకున్నట్టు సమాచారం.దీంతో అసలు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిటెడ్‌శాఖ అంటే మత్తు పదార్థాలను నియంత్రించేదా లేక ప్రోత్సహించేదా అర్థంకాక మండల ప్రజలు తలలు పట్టుకుంటున్నారు.అందరికీ తెలిసేలా తండాలలో నామమాత్రమపు దాడులు నిర్వహించి,కేవలం బెల్లం పానకం ఉన్న డ్రమ్ములను ధ్వంసం చేస్తున్నారేతప్ప ఎక్కడా నాటు సారాను పట్టుకున్న దాఖలాలు లేవని,గ్రామాలలో బెల్టు షాపులు అడ్డగోలుగా విస్తరిస్తున్నా వాటిని నివారించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని,ఇందుకు కారణం ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో మునిగి తేలడమేతప్ప మరొకటి లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఉన్న కొందరు అధికారులు తరచుగా దాడులు నిర్వహించి కేసులు కూడా నమోదు చేశారని,ప్రస్తుత అధికారులు దాడులు నిర్వహించకపోగా,మామూళ్లకు అలవాటుపడ్డట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి నాటుసారా తయారీ అరికట్టాలని,తద్వారా పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు.

# కిష్టాపురం లో అంగరంగ వైభవంగా రామ లింగేశ్వర స్వామి ప్రతిష్ఠ మహోత్సవములు

చింతలపాలెం (ప్రభాత వార్త) మే 17; మండలంలోని కిష్టాపురం గ్రామంలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత నవగ్రహ శ్రీరామ లింగేశ్వర స్వామి ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామ పురోహితులు ఇనుపలుతికేల ఆంజనేయ శాస్త్రి



ఆధ్వర్యంలో బ్రహ్మ శ్రీ వేదమూర్తులు ఇనుపకుతికెల ఆంజనేయ శాస్త్రి శర్మ, వారి కుమారులు బాల ఉగ్ర నరసింహ స్వామి దేవస్థాన



ప్రధాన అర్చకులు నరసింహ మూర్తి శర్మ, అమరావతి వాస్తవ్యులు పరశంరాం రామకృష్ణ చార్యులు శిష్య బృందం, 15 మంది బ్రాహ్మణోత్తములచే కనుల పండుగగా వేడుకలు గ్రామంలో ప్రారంభమై నిర్వహించబడుచున్నవని, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు గణపతి పూజ, రక్షా బంధనం, దీక్షాధరణ, అఖండ దీపారాధన, యాగశాల ప్రవేశం, అంకురారోహణ, తీర్థ ప్రసాద వియోగం , సాయత్రం 4 గంటల సమయంలో వేద మంత్రోచ్ఛారణల నడుమ ద్వారా పూజలు, వేద నారాయణం, దేవత హోమాలు, వాస్తు పూజ, అగ్నిమదనం, వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. 19 వ తేదీ వరకు పూజ కార్యక్రమాలు నిర్వహించబడతాయి అని, సోమవారం ఉదయం జీవ ధ్వజ శిఖరం ప్రతిష్ఠ మహోత్సవ నిర్వహించడం జరుగుతుందని ,



పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని గ్రామ కమిటీ పెద్దలు, సభ్యులు కోరారు.

## పశుపతిని పరామర్శించిన ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 17

మండలంలోని ఏపీ లింగోటం గ్రామనికి చెందిన కాంగ్రెస్ నాయకులు చెరువుగట్టు ఆలయ మాజీ ధర్మకర్త గడ్డం పశుపతికి స్థానిక కామినేని హాస్పిటల్‌లో వెన్నుముక శస్త్ర చికిత్స జరిగినది. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం శనివారం ఆస్పత్రిలో పశుపతిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, పాశం శ్రీనివాస్ రెడ్డి, నూకల శంకర్, మట్టిపల్లి శ్రీను,సట్టు సత్తయ్య, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, తదితర నార్కెట్‌పల్లి మండల నాయకులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## లాడ్జిలో అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

యాదగిరిగుట్ట మే 17 ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుట్ట రోడ్డు లోని టాకీస్ వెనుక ఉన్న లక్ష్మీ నరసింహ ఫ్యామిలీ రూమ్స్ లో ఒక మహిళ మృతి చెంది ఉంది అని సమాచారం రావడంతో, పోలీసులు అక్కడికి చేరుకొని లాడ్జ్ ఓనర్ గి. భరత్ ని విచారించగా చనిపోయిన మహిళ ఒక వ్యక్తి తో శుక్రవారం మధ్యాహ్నం 12.20 గం.ల సమయం లో రూమ్ తీసుకున్నారు అని లార్జ ఓనర్ తెలిపాడు , శనివారం తెల్లవారుజామున 05.40 సమయంలో ఆ మహిళతో వచ్చిన వ్యక్తి బయటికి వెళ్ళిపోయినాడు, కానీ అతను తిరిగి రాకపోయే సరికి అనుమానం వచ్చిన లాడ్జ ఓనర్ భరత్ వెళ్ళి రూమ్ ను తెరిచి చూడగా ఆమె చనిపోయి ఉన్నది అని తెలిపారు. ఇట్టి మహిళ వయస్సు సుమారు 35 40 సం.లు. ఉంటుంది మహిళ లాడ్జ రూమ్ లో సీలింగ్ ఫ్యాన్ కి ఉరి వేసుకుని మరణించినట్లు తెలుస్తుందని తెలిపారు . ఈ సంఘటనపై లాడ్జ ఓనర్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్టుగా యాదగిరిగుట్ట పోలీసులు తెలిపారు..

## వడదెబ్బతో పంచాయితీ కార్మికుడి మృతి

డిండి, మే 17, ప్రభాతవార్త



వడదెబ్బకు గురై పంచాయతీ కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని సింగరాజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలియజేయున వివరాల ప్రకారం సింగరాజుపల్లి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు పొనుగోటి రామేశ్వర్ రావు గత 12 సంవత్సరాలుగా పంచాయతీ లో విధులు నిర్వహిస్తున్నాడు. కాగా వడదెబ్బకు గురై శనివారం మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## నేడు మెగా క్రికెట్ టోర్నమెంట్

గరిడేపల్లి,మే17, ప్రభాతవార్త

:మెగా క్రికెట్ టోర్నమెంట్ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో వెలిదండ గ్రామానికి వెళ్లే మార్గంలో ఈ క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ యూత్ నిర్వాహకులు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు 600 ఎంట్రీ ఫీజు తో జట్టు పేర్లను నమోదు చేసుకోవాలని వారు తెలిపారు.మొదటి బహుమతిగా 20వేల116 సీల్డ్,రెండవ బహుమతిగా 15 వేల116 సీల్డ్,నాలుగవ బహుమతిగా10వేల116 సీల్డ్ లతో దాతల సహకారంతో ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.

## సుధాకర్‌ను పరామర్శించిన ఉషయ్య



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 17

మండలంలోని కొండపాకన గూడెం గ్రామానికి చెందిన మామిడి సుధాకర్ రెడ్డి ఇటీవల జరిగిన యాక్సిడెంట్ లో చెయ్యి ఫ్రాక్చర్ కావడంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ,మాజీ సర్పంచ్ కోమ్మనబోయిన మల్లేష్ తో కలిసి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షులు చలపతి రెడ్డి, తిరుగుడు యాదయ్య ,వల్కి శంకర్ ,దాసరి శివరాజు ,తిరుగుడు నగేష్ ,రమేష్ రెడ్డి, రవి ,సత్తిరెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అందని పరిహారం

*నడిగూడెం, మే 17, ప్రభాతవార్త:*

గత మూడు నాలుగు సంవత్సరాలుగా ఈదురు గాలులకు, అకాల వర్షాలకు పండ్లతోటలు దెబ్బతిని రైతులు నష్టపోగా పరిహారం అందించడంలో పాలకులు విఫలమయ్యారని పండ్ల తోటల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి పండ్ల తోటలను సాగు చేయగా పంట చేతికి వచ్చే సమయానికి ఈదురు గాలులు రావడం అకాల వర్షాలు కురవడంతో పండ్ల తోటలు దెబ్బతింటున్నాయి. దీంతో రై తులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. జరిగిన నష్టాన్ని హార్టికల్చర్ అధికారులు అంచనా వేసి నివేదికలను ప్రభుత్వానికి పంపుతున్నారే తప్ప పరిహారం మాత్రం మంజూరు కావడం లేదు. దీంతో రైతులు అప్పుల పాలవుతున్నారు. ఈదురు గాలులకు మామిడికాయలు నేలరాలి నష్టపోయినప్పటికీ పంటల బీమా పథకం కింద కూడా పరిహారము మంజూరు చేయలేదని రైతులు అంటున్నారు. పంటల బీమా పథకాన్ని అమలు జరపటంలో పాలకులు విఫలమయ్యారన్నారు. నష్టాల బారిన పడుతున్న పండ్ల తోటల రైతులు మామిడి తోటలను నరికివేసి వ్యవసాయ భూములుగా మార్చి వరి సాగు చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్న మామిడి తోటల రైతులను ఆదుకునేందుకు ప్రవేశపెట్టిన పంటల బీమా పథకం పేరుకు మాత్రమే ఉందని రైతులంటున్నారు. ఈ సంవత్సరం కూడా ఈదురు గాలులకు మామిడికాయలు నేలరాలి రైతులు తీవ్రంగా నష్టపోయారు. నష్టపరిహారాన్ని అంచనా వేసే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారము అందించాలని పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రైతులు కోరుతున్నారు




# అర్హులైన కుటుంబాలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



*మునగాల మే 17 ప్రభాతవార్త*

పార్టీలకు అతీతంగా అర్హులైన కుటుంబాలకు మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు. అధికార పార్టీ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీని వదిలి వెళ్తారని భయంతో భావించి ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అవకతవకలు జరిగాయని చిల్లర రాజకీయం చేస్తున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. గత పాలకుల పాలనలో నిరుపేదలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందకుండా పార్టీ నాయకులే అడ్డుపడ్డారని గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం పరుస్తున్నారని అన్నారు. దళిత బంధు, బీసీ బందు సంక్షేమ పథకాల మంజూరులో టిఆర్ఎస్ పార్టీ లో కీలక బాధ్యతలు స్వీకరించి నాయకులకు మాత్రమే దక్కించుకున్న విషయము అందరికి తెలిసిందే అన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేద ప్రజల పక్షాన ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరావు కాంగ్రెస్ నాయకులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య వీరబాబు, కాసర్ల. శ్రీనివాసరావు , చింతకాయల. నాగరాజు. కొండ. రామాంజి, శెట్టి. గిరి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనం నడిపిన, వారిని ప్రోత్సహించిన చర్యలు తప్పవు



*మునగాల మే 17 ప్రభాతవార్త*

మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే బాధ్యులపై చర్యలు తప్పవని మునగాల సర్కిల్ సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం 3 మండలాలకు సంబంధించిన మైనర్ డ్రైవింగ్ చేసినటువంటి వ్యక్తులువారి తల్లిదండ్రులుకు మునగాల సీఐ కార్యాలయంలో అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రోడ్డు భద్రత, హెల్మెట్ ధరించడం గురించి అవగాహన కలిగించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. లైసెన్స్, సిబుక్, ఇన్సూరెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో 90 శాతం ప్రాణాపాయం నుంచి బయట పడవచ్చునని చెప్పారు. కుటుంబ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలను నపడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని వాహనదారుడు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి టిడిపి మండల అధ్యక్షుడిగా చాపల శ్రీను

*అనంతగిరి మే 17 ప్రభాత వార్త:*



మండల తెలుగుదేశం పార్టీ కార్యవర్గ ఎన్నిక శనివారం జరిగింది. దీనిలో భాగంగా మండల అధ్యక్షునిగా చాపల శ్రీను మరోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా నరేష్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏటుకూరి సురేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చాపల శ్రీనివాసరావు మాట్లాడుతూ కోదాడ పట్టణంలో జరిగిన మండల పార్టీ కార్యవర్గ ఎన్నికలు పార్టీ సీనియర్ నాయకులు వయానారాయణ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పరిశీలకుడు నాతాల నాగిరెడ్డి సమక్షంలో ఎన్నిక జరిగినట్లు ఆయన తెలిపారు. పార్టీకి సేవ చేసే అదృష్టాన్ని మరోసారి కల్పించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రానున్న స్థానిక ఎన్నికలు తెలుగుదేశం పార్టీ సత్తాను చాటే విధంగా నాయకులు కార్యకర్తలతో కలసి కట్టుగా పని చేస్తామనని హామీ ఇచ్చారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నడిగూడెం, మే 17, ప్రభాతవార్త:*

మండలంలోని సిరిపురం విద్యుత్తు సబ్స్టేషన్ పరిధిలో అత్యవసర మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ కె. సైదయ్య తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సిరిపురం, శ్రీరంగాపురం, వల్లపురం ఫీ డర్స్ పరిధిలో విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

# అన్న ప్రసాద వితరణ

*˜మునగాల మే 17 ప్రభాతవార్త*



వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ చెందిన జల్లా. నాగేశ్వరరావు హేమలత వివాహ వా ర్షి కో త్స వ ం సందర్భంగా ముకుందాపురం గ్రామంలోని ఇందిర అనాధ వృద్ధాశ్రమం లో అన్న ప్రసాద వితరణ(రుచి ఫ్యామిలీ రెస్టారెంట్) సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు యస్ యస్ రావు మాట్లాడుతూ అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ అనాధలకు ఆదుకునే విధంగా కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు సేకు శ్రీనివాస రావు, సెక్రెటరీ పత్తి నరేందర్, కోశాధికారి వెంపటి ప్రసాద్, డిస్టిక్ ఇంచార్జ చల్లా లక్ష్మీ నరసయ్య, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ ఇమ్మడి సతీష్ బాబు, వృద్ధాశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, అనాధాశ్రమం సిబ్బంది పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు అమ్మాలి

*మునగాల మే 17 ప్రభాతవార్త*



రైతులకు నాణ్యమైన విత్తనాలు అమ్మాలని మునగాల బి రాజు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్ ను పోలీసుల ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అమ్మే విత్తనాలకు తప్పనిసరిగా బిల్లు అందించాలన్నారు. మేలురకమైన విత్తనాలు అందించే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వహకుల పైనే ఉందన్నారు. పత్తి విత్తన ప్యాకెట్ పై తయారీ ముగింపు తేదీలు తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. రైతుల పట్ల మర్యాదతో ప్రవర్తించాలన్నారు. తనిఖీలు ఎస్సై ప్రవీణ్ కుమార్ గ్రోమోర్ సెంటర్ నిర్వాహకులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధిలో విద్యార్థులకు శిక్షణ

*నడిగూడెం, మే 17, ప్రభాతవార్త:*

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కాలేజీల్లో చదువుతున్న, చదువు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులకు ఉపాధి కల్పన లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఉంటుందన్నారు. 18 నుండి 25 సంవత్సరాలు వయస్సు కలిగిన విద్యార్థులు శిక్షణకు అర్హులు అన్నారు. జూన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా 239 సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుతము చదువుకుంటున్న విద్యార్థులతో పాటు చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులు సైతం నియమ నిబంధనల ప్రకారం శిక్షణకు అర్హులన్నారు. శిక్షణ అనంతరము ఉపాధి ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు పేర్కొన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ పూర్తిచేసిన, డిగ్రీ ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులతోపాటు, చదువు మధ్యలో మానేసి 18 నుండి 25 సంవత్సరాలు వయసు కలిగిన వారు ఈ శిక్షణకు అర్హులు అన్నారు. శిక్షణకు హాజరు అయ్యే విద్యార్థులు నడిగూడెం గురుకుల పాఠశాల, కాలేజీలో ఈనెల 19 వరకు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వివరాలకు పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# ఉత్తమ రైతు అవార్డు



*నడిగూడెం, మే 17, ప్రభాతవార్త:*

మండలం తెల్లబెల్లి గ్రామానికి చెందిన 13 బి కొమరబండ మేజర్ మాజీ చైర్మన్, చుక్క బాబురావు ఉత్తమ రైతు అవార్డు కు ఎంపికయ్యారు. హైదరాబాద్ క్షేత్ర ఆఫీసులో ఆయన ఈ అవార్డును అందుకున్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు కనుగుణంగా క్రిమి సంహారిక మందులు వాడకం తగ్గించి రసాయన ఎరువులతో అధిక దిగుబడులకు కృషిచేసిన బాబురావుకు ఈ అవార్డు లభించింది. గ్రామంలో పలువురు రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు, నాయకులు బాబురావును మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర ప్రతినిధులు చుక్క వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ చందు, సీనియర్ డైరెక్టర్స్ జీవి రామారావు, బొజ్జ (వైస్ ప్రెసిడెంట్) తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో విత్తనాలు అందజేయాలి

*నడిగూడెం, మే 17, ప్రభాతవార్త:*

వానాకాలం సీజన్ ప్రారంభం కానున్నందున సకాలంలో రైతులకు విత్తనాలను అందజేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. జీలుగు విత్తనాలు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచి రైతులకు పంపిణీ చేయాలన్నారు. ఇంతవరకు జీలుగు విత్తనాలు మండల కేంద్రాలకు రాలేదన్నారు. ముందుగా రైతులు జైలుకు విత్తనాలను వ్యవసాయ భూముల్లో చల్లుకొని ఆ తర్వాత వర్షాలు కురవగానే కలియ దున్ని వానాకాలం వరి సాగుకు శ్రీకారం చుడతారన్నారు. ఇప్పటికే గ్రామాల్లో రైతులు దుక్కులు దున్నటము ప్రారంభించారన్నారు. విత్తనాలను అదునులో అందుబాటులో ఉంచితే వెంటనే నార్లు పోసుకొని సకాలంలో వానాకాలం వరిసాగుకు శ్రీకారం చుడతారన్నారు. వ్యవసాయ బావులు, బోర్ల కింద ముందుగా వరి సాగు ప్రారంభం కానున్నందున వెంటనే అధికారులు విత్తనాలు, జిలుగులు అందుబాటులో ఉంచాలన్నారు.

# ఎలాంటి సాకులు లేకుండా కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

## మ్యాచర్ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్న ఐకెపి సెంటర్ నిర్వాహకులు.

*వలిగొండ మే 17 ప్రభాతవార్త :*

మండలంలోని వెల్వర్తి గ్రామ రైతులు స్థానికంగా ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇబ్బందులు పరిష్కరించి ధాన్యం కొనుగోలు చేయాలంటూ శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. వెల్వర్తి గ్రామ పరిధిలో రైతులు పండించిన పంటను ఐకెపి సెంటర్కు తీసుకువస్తే కొనుగోలు చేయడం లేదని అవే ధాన్యాన్ని వలిగొండ మార్కెట్ కు తీసుకువెళ్తే వెంటనే కొనుగోలు చేశారని, ఈ సెంటర్ లో ఎందుకు కొనుగోలు చేయడం లేదంటూ ఆందోళన దిగారు.అవే వడ్లు ఏ సెంటర్ కి వెళ్లిన కొనుగోలు చేస్తున్నారు. కానీ వెల్వర్తి సెంటర్ లోనే కొనుగోలు చేయకపోవడం, కటింగ్ పెట్టడం, ఏదో ఒక సాకు చూపి రైతులను ఇబ్బంది పెట్టడం జరుగుతుందని, వెంటనే సమస్యలు



పరిష్కరించాలని రైతులు ఆవేదనకు చెందారు. ఈ ధర్నా సందర్భంగా ఇరువైపులా కిలోమీటర్ల మేరా వాహనాలు నిలిచిపోగా స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ తన సిబ్బందితో సంఘటన స్థలం చేరుకొని రైతులతో మాట్లాడి ధర్నా విరమింప చేయాలని కోరిన వినకపోవడంతో ఎస్సై సబ్ కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడించి ధర్నా నిర్వహింపచేసి రాకపోకలను కొనసాగించారు




# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే ఎగుమతి చేయాలి.

**.యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు.**

*వలిగొండ మే 17 ప్రభాతవార్త*



:ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే ఎగుమతి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.శనివారం వలిగొండ మండలంలో కలెక్టర్ పర్యటించి ప్రొద్దుటూరు, ఏదుళ్లగూడెం సహకార సంఘ ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలను అదే విధంగా నాతాళ్ల గూడెం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు.అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన ధాన్యం ఎట్టి పరిస్థితుల్లోనూ కేంద్రాల్లో ఉంటానికి వీలులేదని వెంటనే తరలించాలని కలెక్టర్ అధికారుల ఆదేశించారు.అదేవిధంగా రైతుల ధాన్యం తడిసిపోకుండా ముందస్తుగా టార్పాలిన్స్ ఏర్పాటు చేయాలన్నారు.ప్యాడి క్లీనర్ ల తో ధాన్యాన్ని శుభ్రపరిచి నాణ్యత గల ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు .రైతు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించాలని, సదరు రైతు వివరాలతో రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు.కొనుగోలు కేంద్రాలలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అదేవిధంగా రైతులు కూడా అప్రమత్తం చేయాలన్నారు.ట్రక్ షీట్ కట్ చేయడం ఓ పి ఎం ఎస్ లో నమోదు చేయటం వెంట వెంటనే జరిగిపోవాలని ఏమాత్రం అశ్రద్ధ తగదు అన్నారు.ధాన్యం కొనుగోల ప్రక్రియ వేగవంతంగా ఉండాలని సూచించారు.

# ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**

*భువనగిరి రూరల్ మే 17 ప్రభాతవార్త*

: ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించుటకై జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అధ్యక్షతన జిల్లా అధికారులతో జూమ్ సమావేశంలో ఏర్పాటు చేశారు .ఈ సమావేశంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 22 నుండి 29 వరకు అడ్వాన్స్ ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నందున పరీక్షల సమయంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా నిర్వహించాలని, పరీక్ష సమయానికి తగువిధంగా బస్సులు నడపాలని, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని, పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్స్ మూసివేయాలని, కేంద్రాలలో విద్యార్థులకు మెడికల్ వసతులు కల్పించాలని, జిల్లా అధికారులకు ఆదేశించారు. మొదటి సంవత్సరం పరీక్షలు ఉదయం 9 నుండి 12 గంటల వరకు జరుగుతాయని,



రెండవ సంవత్సరం పరీక్షలు మధ్యాహ్నం 2.30 నుండి 5.30. వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, డిసిపి, భువనగిరి ఆర్డీవో కృష్ణా రెడ్డి, చౌటుప్పల్ శేఖర్ రెడ్డి, వైద్య శాఖ అధికారి మనోహర్, విద్య శాఖ అధికారి సత్యనారాయణ, డిపో మేనేజర్ ,పోస్ట్ మాస్టర్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*గుండాల, మే 17 ప్రభాతవార్త*



విద్యుత్ సబ్ స్టేషన్లలో నెలకొన్న సమస్యల మరమత్తుల పనులు చేపట్టడానికి రేపు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఏఇ అంబాల నరసింహ తెలిపారు. . గుండాల మండల కేంద్రంలోని 132/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గుండాల,పాచిల్ల, రామారం, మాసాన్‌పల్లి, మరిపడిగ, గంగాపురం, నూనె గూడెం, గ్రామాల్లో ఆదివారం ఉదయం 08:00 గంటల నుంచి 11:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ గుండాల ఏ ఇ అంబాల నర్సిములు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు పై విషయాన్ని గమనించి సహకరించగలరని ఆయన కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కోకభిక్షం

*మోత్కూర్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త*

మోత్కూరు మండలం అనాజిపురం గ్రామానికి చెందిన ఉప్పల రామచంద్రయ్య వడదెబ్బ తగిలి శుక్రవారం మరణించారు. సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఈసీ మెంబర్ బి ఆర్ ఎస్ నాయకులు కోకభిక్షం భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వల్లందాస్ వెంకటయ్య, కుమ్మరి కుంట్ల శేఖర్, రెడ్డి చుక్క వెంకటయ్య, ఉప్పల యాదయ్య, నిమ్మల సత్యనారాయణ, చుక్క కృష్ణ, బర్రె శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు



# ఇంజనీరింగ్ కాలేజీల అక్రమాలపై విచారణ జరిపించాలి

## .ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు

*భువనగిరి రూరల్ మే 17 ప్రభాతవార్త*

:తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ ఫీజులు పెంచాలనే నిర్ణయాన్ని విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మమత డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్ లో శనివారం ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత హాజరై మాట్లాడుతూ.. మే 21 నుండి 25 వరకు పట్టణంలో జరుగు జిల్లా నాయకత్వ స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అధ్యాపకులను నియమించకుండా బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయటం కోసం సిలికాన్ వేలి ముద్రలని వేస్తూ అక్రమంగా అధ్యాపకులు ఎక్కువగా ఉన్నారనే పేరుతో ప్రభుత్వాన్ని, ఉన్నత విద్యామండలిని,ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు మోసం చేస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో 175 ఇంజనీరింగ్ కళాశాలలు ఉండగా అందులో కేవలం పదుల సంఖ్యలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలు మాత్రమే టిఎఫ్ఆర్సి నిబంధనలకు అనుగుణంగా అధ్యాపకులు సౌకర్యాలు కలిగి ఉన్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫీజులు పెంచాలని ప్రతి పాదనలు తెలంగాణ అడ్మిషన్ ఫీ రెగ్యులేషన్ కమిటీ (టిఎఫ్ఆర్సి)కి ఇచ్చారని తెలిపారు. టిఎఫ్ఆర్సి దగ్గర ఈ ఫీజులు నిర్ణయించడం కోసం మేము అధ్యాపకుల మీద ఎక్కువగా ఖర్చు పెడుతున్నామని, మౌలిక వసతులు కల్పిస్తామని వందల కోట్ల అవినీతికి పాల్పడే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇంజనీరింగ్ కాలేజీలలో ఉన్న లోపాల మీద సిఎం ఉన్నత స్థాయి కమిటీ సమీక్ష చేసి చర్యలు తీసుకోవాలని, ఇంజనీరింగ్ కాలేజీల అక్రమాలనన్నింటిని బయట పెట్టి తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులందరికీ ఇంజనీరింగ్ విద్యను అందించే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు.శిక్షణ తరగతులకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న క్లాసుల జయప్రదం కోసం విద్యార్థులు, విద్యావేత్తలు, ప్రజా ప్రతినిధులు జయప్రదం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం,జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్,సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యుదు బుగ్గ ఉదయ్, నరేందర్, హిందు రాణి తదితరులు పాల్గొన్నారు..

# గోడ పత్రికను ఆవిష్కరించిన అదనపు కలెక్టర్

*భువనగిరి, మే 17 ప్రభాతవార్త*

: జిల్లా లోని మైనారిటీ గురుకుల పాఠశాల గోడ పత్రిక ను రెవెన్యూ అదనపు కలెక్టర్ జి. వీరా రెడ్డి ఆవిష్కరణ చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మూడు మైనారిటీ గురుకుల పాఠశాల , కళాశాల లో ప్రవేశాలకు సంబంధించి గోడ పత్రిక ను రెవెన్యూ అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాల మరియు కళాశాల ఆలేరు (బాలికలు) భువనగిరి (బాలురు) చౌటుప్పల్ (బాలురు) లో ముస్లిం విద్యార్థులకు 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ప్రవేశాలు జరుగుతున్నాయని ,మూడు సంస్థల్లో కూడా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, ముస్లిం విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి యాదయ్య, ఆర్.సి.ఓ గంగ్ర శ్రీకాంత్, వివిధ జిల్లా సంక్షేమ అధికారులు నాగిరెడ్డి, శ్యాంసుందర్, మాజీద్ తదితరులు పాల్గొన్నారు.



# కబ్జాల చెరల్లో చెరువులు ..

## - గ్రామ, పట్టణాలలో సాగు, తాగునీటి కష్టాలు - చెరువుల పూడిక ఈ వేసవిలో జరిగేనా .

*హుజూర్‌నగర్‌టౌన్ మే 16 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 5 మండలాల్లో ఉన్న కాకతీయులు, నిజాం కాలంనాడు వ్యవసాయ సాగునీరు, తాగు నీటి అవసరాల కోసం నిరి ్మంచిన చెరువు లన్నీ కబ్జాలపాలై వాటి ఉనికి పూర్తిగా కనుమరుగవుతుంది. తెలంగాణ ప్రాంతంలో



నిజాం పరిపాలన నుంచి స్వాతంత్ర్యం రాకముందు స్థానిక రాజులు, పాలకులు ఈ ప్రాంతంలో గ్రామీణ ప్రజల అవసరాల కోసం ఎంతో ముందుచూపుతో గ్రామాలలో పెద్ద ఎత్తున చెరువులను, కుంటలను ఏర్పాటు చేయడం వల్ల గ్రామాల్లో ప్రజలకు సాగు, త్రాగు నీరుతోపాటు పశు పక్ష్యాదులకు సైతం నీళ్ల దొరికేవి. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మొత్తం 146 చెరువులు ఉండగా ఇప్పటికే అందులో చాలా చెరువులు, కుంటలు ఆక్రమణల వల్ల కనుమరుగు కాగా ఉన్న చెరువులు సైతం అన్ని పక్కలా కబా ్జలమయం కావడం వల్ల పెద్ద చెరువులు సైతం చిన్న కుం టలుగా మారి గ్రామాలలో ఇప్పటికే సాగు, త్రాగునీటి సమస్యలు ఎంతగానో పెరిగాయి. నియోజకవర్గంలోని అనేక గ్రామాలలో కొంతమంది అక్రమంగా చెరువు శి ఖం భూములను పూర్తి స్థాయిలో కబ్జా చేస్తూ దర్జాగా కొంతమంది గృహాలు, అలాగే వ్యవసాయ క్షేత్రాలు ఏర్పాటు చేసుకొని దండిగా సంపాదిస్తూ గ్రామాల్లో చెరు వుల ఉనికి లేకుండా చేస్తున్నారు. గ్రామాల్లో చెరువుల, కుంటల చుట్టుపక్కల కొంత మంది రైతులు అక్రమ కబ్జాల వల్ల వందలాది ఎకరాలకు సాగు నీరందించిన చెరువులు నేడు పూర్తి స్థాయిలో వ్యవసాయ సాగునీటి అవసరాలకు ఉపయోగపడని విధంగా కేవలం అవి చేపల పెంపకానికి పనికి మాత్రమే వచ్చే విధంగా మారాయి.

నియోజకవర్గంలోని మొత్తం 146 చెరువులు ఉండగా అందులో చింతలపాలెం మండలంలో చింతలపాలెం ఊరచెరువు, ఎర్రకుంట, జడవానికుంట, పాపిట్లమ్మ చెరువు, అచ్చన్నకుంట, లచ్చాయికుంట, తమ్మారం గ్రామంలోని నాగులకుంట, తమ్మిరాజుకుంట, కిష్టాపురం గ్రామంలో గోవిందరాజు కుంటలు



ఉన్నాయి. అలాగే గరిడేపల్లి మండలంలోని కుతుబ్‌షాపురంలో జానకిరామయ్యకుంట, కొత్త చెరువు, కాలవపల్లి గ్రామంలోని కాలవపల్లి బంధం, నిజాం జల్, ఊరచెరువు, సర్వారంలో పాండవులకుంట, తుమ్మలచెరువు, అంతిరెడ్డి కుంట, గరిడేపల్లిలోని రాగిచెరువుకుంట, తాళ్ల చెరువు, చేపలచెరువు, కల్మల్‌చెరువు గ్రామంలోని రేగులకుంట, ఊరచెరువు, పొనుగోడులోని మల్లయ్యకుంట, ఊరచెరువు, గడ్డిపల్లిలోని భోగ సముద్రం, తుమ్మలకుంట, మంగయ్యకుంట, ఎర్రకుంట, పాపినికుంట, గాజులకుంట, మహాసముద్రం కుంట, తాళ్లమల్కాపురంలోని గరుడ సముద్రంకుంట, రాయినిగూడెంలోని సురాలదేవి చెరువు, సాల్వానికుంట, ఊరకుంట, వెలిదండలోని కోనాయిగూడెం చెరువు, కొమ్మరకుంట, మఠంపల్లి మండలంలో మట్టపల్లి లో మారాయికుంట, కారుపోతులకుంట, చౌట పల్లిలోని పోతులూరికుంట, ఊరచెరువు, ది ర్శినాల చెరువు, మఠంపల్లిలోని మామిళ్ల చెరువు, కారనయ్యకుంట, తీగలచెరువు, రాంరెడ్డికుంట, పెదవీడులోని ఊరచెరువు, చిన్న ఊరచెరువు, చిన్నరామ య్యకుంట, అవిరెడ్డికుంట, చింతలమ్మ కుంట, రఘునాథపాలెంలోని పావురాలకుంట, మల్లెంపల్లి కుంట, యాతవాకిళ్లలో ఊరచెరువు, వేములూరివాగు, అల్లీపురంలో అ చ్చమ్మ చెరువు, మేళ్లచెరువు మండలంలో మేళ్లచెరువులో నాగుల చెరువు, ఊరచెరువు, పెద్ద చెరువు, కందిబండ గ్రామంలోని ఊరచెరువు, రెడ్ల చెరువు, రేవూరులో ని గోపాలరావు చెరువు, నేరేడుచర్ల మండలంలోని నేరేడుచర్లలో ఎర్రకుంట, చెరువుజల్, కొత్తకుంట, దిర్శించర్లలోని పికప్‌వేర్, ఊరచెరువు, నర్సిరెడ్డిగూడెంకుంట, గోదావరి కుంట, కొత్తకుంట, కల్లూరులోని లచ్చకుంట, కుమ్మరికుంట, సాయిచెరువు, ఫత్తేపురం గ్రామం లోని చాకలికుంట, ఈటకుంట, పావురోనికుంట, గారుగులకుంట, తుమ్మకుంట, ఎల్లారంలో నంది బాయి కుంట, బొడ్డువారికుంట, జాలుకుంట, దాసారాంలో కుమ్మరికుంట, పెంచికల్‌దిన్నలో ఊరచెరువు, మేడారంలో జీళ్లచెరువు, సోమా రంలో మీగడంబాయితండా, చిల్లేపల్లిలో చింతకుంట, ఊంచెరువు, ఉప్పాలకుంట, జానల దిన్నెలోని దుగ్గిదేవి చెరువు, పాలకీడు మండలంలోని గుండ్లపహాడ్‌లో ఎల్లమ్మవారి కుంట, మొగిలిపేట చెరువు, చౌటకుంట, గంగిరెడ్డి కుంట, బొత్తలపాలెం కీతవారికుంట, ఊరకుంట, అందవారికుంట, అలంగాపురంలో కోటయ్యకుంట, దోమకుంట, చింతకుంట, పాలకీడులో తుమ్మలచెరువు, ఎల్లకుంట, శూన్యంపహాడ్ గ్రామంలో సూరమ్మకుంట, జాన్‌పహాడ్‌లో ఉప్పునీటివాగు చెక్‌డ్యాం, మూనుల చెరువు, గుడుగుంట్లపాలెంలో దాసరి కుంట, ఎల్లాపురం జీలుగుకుంట, చేనాగ చెరువు, సజ్జాపురంలో తోటచెరువు, కోమటికుంట ఊరచెరువు, నియోజకవ ర్గ కేంద్రమైన హుజూర్



నగర్ పట్టణ పరిధిలో పోతులూరికుంట, తుమ్మలకుంట, ఊరచెరువు, అల్లసింగారికుంట, బట్టువారికుంట, ఇక మండలంలోని లింగగిరిలో సీ తారాముల కుంట, ఊరచెరువు, చిన్నచెరువు, పెద్ద చెరువు ఉన్నాయి. అలాగే బూరుగడ్డలో పెద్ద చెరువు, మోదుగులకుంట, మోదుగుకుంట, ఉదయ్‌కుంట, నల్లచెరువు, లక్కవరంలో దర్శినకుంట, ఉత్తరం చెరువు, బొత్తలకుంట, మాచారంలో ఎప్పకుంట, జమ్మికుంట, నల్లచెరువు, అమరవరంలో తంగెటకుంట, బంధం, పల్లా యివారికుంట, ఊరకుంట, గారుగచెరువు, ఎర్రకుంట, అంజలీపురంకుంట, ఊరచెరువు, చింతమ్మకుంట, వేపలసింగారంలో ఊరచెరువులు ఉన్నాయి.

### పూడిక తీత ఈ వేసవిలో జరిగేనా ... ?

ఇప్పటికే అనేక చెరువులు పూర్తిగా కబ్జాలపాలై కుంచించుకుపోయి కుంటల మాదిరిగా మారగా ఉన్న చెరువులన్నీ పూర్తిగా పూడిక నిండి నీటి నిల్వ సామర్థ్యం తగ్గడం వల్ల వర్షాలు వచ్చినపుడు గానీ, సాగర్ జలాలతో నింపడానికి పూర్తి స్థాయిలో సామర్థ్యం లేకపోవడంతో కొన్ని రోజులకే చెరువులన్నీ పూర్తిగా ఎండిపోయి గ్రామాల్లో వేసవి రాకముందే సాగు, త్రాగు నీటి కష్టాలు మొదలవుతున్నాయి. చెరువు కింది భూములన్నీ ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. ముఖ్యంగా నీటిపారుదల శాఖ అధికారులు, ప్రభుత్వం వేసవిలో నీళ్ల లేని సమయంలో చెరువులను పూడిక తీసి అభివృద్ధి చేసి చెరువు కట్టలను మరమ్మత్తులు చేసి ఉన్న చెరువులనుకాపాడాలని అందుకోసం చెరువులను పూర్తి స్థాయిలో నింపడానికి కావలసిన ఏర్పాట్లు చేయడంతోపాటు సర్వే చేసి చెరువుల సరిహద్దులు సరిగా ఏర్పాటు చేసి ఉన్న చెరువులనైనా కాపాడాలని ఆయా మండలాల రైతు సంఘాల నాయకులు, గ్రామీణ ప్రజలు

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పూజలు

*నార్కట్‌పల్లి ప్రభాతవర్తా మే 17*

తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించి కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు ముందు తరాలకు గొప్ప బహుమతి అన్నారు బిఆర్ఎస్ నాయకులు. శనివారం సరస్వతి నదిపుష్కరాలు సందర్భంగా కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేసి తదనంతరం కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయ దర్శనం చేసుకొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రెగ్గట్టే మల్లికార్జున్ రెడ్డి , నల్లగొండ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ , రేగట్టే. మహేందర్ రెడ్డి దంపతులు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్ని శుభాలు చేకూరాలని, రైతులు , ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.






## కాంగ్రెస్ నాయకుడు మధుసూదన్ రెడ్డి మృతి ..అంత్యక్రియలకు హాజరైన పలువురు నేతలు



*మునుగోడు మే 17 ప్రభాత వార్త*

మండల పరిధిలోని కొంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వెదిరే ఫౌండేషన్ చైర్మన్ మేఘా రెడ్డి తండ్రి మధుసూదన్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం కన్నుమూశారు. శనివారం గ్రామంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి పలువురు రాజకీయ నాయకులు హాజరైమధుసూదన్ రెడ్డి పార్ధివ దేహానికి పుష్పాంజలులు అర్పించి సంతాపం తెలిపారు. అలాగే ఆయన కుమారులైన వేదిరే బ్రదర్స్ కు ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతరెడ్డి, మారగోని అంజయ్య గౌడ్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, జాల వెంకన్న, మేకల శ్రీనివాస్ రెడ్డి, దోకూరి వేణుగోపాల్ రెడ్డి, బొలుగురి లింగయ్య, చాపల మారయ్య, కుంభం చెన్నారెడ్డి, ఇదులకంటి కైలాష్, బొలుగురు నరసింహ, బోయపాటి సురేందర్, జిట్టగోని మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ కుటుంబానికి తోటి విద్యార్థులు చేయూత



*మునుగోడు, మే 17 (ప్రభాత వార్త)*

మునుగోడు మండలానికి చెందిన ప్రతిభ స్కూల్ 2008-09 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు తమ మిత్రుడు ఎంపల్ల నరేష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలుసుకొని, అతని కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడాలని నిర్ణయించారు. ఈ క్రమంలో వారు కలసి రూ. 1,02,000/ (లక్ష రెండు వేల రూపాయలు) నగదు సహాయంగా సమీకరించడంతో పాటు, 25 కేజీల బియ్యాన్ని కూడా అందజేశారు. ఈ సహాయాన్ని నరేష్ కుటుంబానికి అందజేసి, ఆ మొత్తాన్ని ఆయన కుమార్తె పేరిట భవిష్యత్‌కు తోడ్పడేలా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని సూచించారు. ఇది మానవత్వానికి అద్దం పట్టే స్నేహితులు అండగా నిలిచారని పలువురు అభినందించారు.

## వేణుగోపాలునికి వార్షిక బ్రహ్మోత్సవాలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 17*

మండల కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 19 నుండి స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన చైర్మన్ దోసపాటి ప్రసాద్, కమిటి సభ్యులు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం 10గం“లకు విష్ణు, లలిత భజన కార్యక్రమం, ఉదయం 11:30 గం“ నిమిషాలకు వార్షిక బ్రహ్మోత్సవ కళ్యాణ మహోత్సవం, అనంతరం స్వామివారి వాహనసేవ, తీర్థప్రసాద గోష్టి నిర్వహించబడును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కళ్యాణం పై కూర్చునే భక్తులు, ఉత్సవాలకు సహకరించాలనుకునే దాతలు తమ వివరాలను చరవాణి నంబర్లు 8978991500, 9949034526 ద్వారా కమిటీ సభ్యులకు తెలపాలని మనవి చేశారు.

# పలు కుటుంబాలకు ప్రసన్నరాజ్ పరామర్శ

**కట్టంగూర్, మే 17, ప్రభాతవార్త**

మ్తండలంలోని కలిమేర గ్రామానికి చెందిన పలు కుటుంబాలను శనివారం టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్న రాజ్ పరామర్శించారు. కల్మెర గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో కత్తుల నరసమ్మ మరణించారనే వార్త తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు . అదేవిధంగా కలిమెరలో ఇంటి రేకులు సరిచేస్తూ ప్రమాదవశాస్తు రేకులపై నుండి కిందపడిన పాదూరి శిష్పాల్ రెడ్డి హాస్పిటల్ నుంచి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వార్త తెలుసుకొని





వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, నల్గొండ జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మండల సీనియర్ నాయకులు మేకల రమేష్, నకిరేకల్ టౌన్ మాజీ అధ్యక్షులు ఎల్లపు రెడ్డి సైదిరెడ్డి, శివాలయం చైర్మన్ పిన్నపరెడ్డి జాన్ రెడ్డి, జాగృతి అధ్యక్షులు తండు సోమయ్య, రూపని వెంకటయ్య, కత్తుల నాగయ్య, కత్తుల నరసింహ, కత్తుల చంద్రశేఖర్, కత్తుల శివ, శ్రీకాకోల మిథున్, బొడ్డుపల్లి వెంకన్న. వరికుప్పల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజె 143 నాంపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక

**నాంపల్లి,17మే,ప్రభాతవార్త:**

టియుడబ్ల్యూజె 143 నాంపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా యూనియన్ కార్యదర్శి,జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గాలెంక గురుపాదం, మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కామిశెట్టి యాదయ్య సారధ్యంలో ఈ ఎన్నిక జరిగినట్లు తెలిపారు.మండల కమిటీ గౌరవాధ్యక్షులుగా కోట అయోధ్య,అధ్యక్షునిగా గడ్డం వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షులుగా కాలెంక విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా కర్నాటి భక్త



తుకారం,సంయుక్త కార్యదర్శిగా నేరెళ్ల సైదయ్య, కార్యదర్శిగా జి.లింగస్వామి,ప్రచార కార్యదర్శిగా సైదన్న, కోశాధికారిగా కొరే వెంకటేష్‌లతోపాటు మరో ఆరుగురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనట్లు జిల్లా కార్యదర్శి గురుపాదం శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల నూతన కార్యవర్గాన్ని ఆయన అభినందించారు.అనంతరం ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గాలెంక గురుపాదంను స్థానిక పాత్రికేయులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్‌కు నాంపల్లి మండల నూతన కార్యవర్గం,అధ్యక్ష కార్యదర్శులు కృతజ్ఞతలు తెలిపారు.

## మల్కాపురంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**చౌటుప్పల్, మే 17 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామ పరిధిలోని సుచిర్ ఇండియా వెంచర్ నందు టిఎస్ఐసి భవనం వెనుకాల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శనివారం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మృతుడు గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు పరిశీలించగా తాటిచెట్టు కింద సుమారు 42-45 ఏళ్ల వయస్సులో ఉన్న వ్యక్తి ఒకరోజు క్రితమే మృతి చెందినట్లు గుర్తించారు. శరీరం మొత్తం చీమలు పట్టి ఉన్నాయి. మృతుడు 5.4 ఫీట్ల ఎత్తు, చామన్‌చాయ రంగులో చిరిగిన గోదుమ రంగు రెడీమేడ్ షర్టు వేసుకన్నాడని, నడుము కింద ఎర్రటి టవల్ ఉందన్నారు. ఎరుపు రంగు మొలతాడు ధరించి కుడి చేతిపై అనుశ్రీ అనే ఇంగ్లీష్ అక్షరాలతో పచ్చబొట్టు పొడిచి ఉందన్నారు. కుడి చేతికి ఎరుపు రంగు దారాలు ఉన్నాయన్నారు. మృతుడు గత రెండు రోజుల క్రితం ఈ ప్రాంతంలో తిరుగుతున్నాడని, ఎండ దెబ్బ తగిలి మృతి చెంది చెందాడా.. లేక ఇతర అనారోగ్య కారణాలతో మృతి చెంది ఉన్నాడా అన్న కోణంలో పోలీసులు కేసు ధర్యాప్తు జరుపుతున్నారు.

## ఇంటిని కూల్చవద్దని ఆత్మాహత్యాయత్నం

**సంస్థాన్‌నారాయణపురం, మే 17 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో బద్దం యాదయ్య అక్రమంగా ఇంటి నిర్మాణం చేపట్టాలని పలుమార్లు మండల పరిషత్, గ్రామ పంచాయతీ ద్వారా నోటీసులు జారీ చేసినా స్పందించకపోవడంతో శనివారం ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి పోలీసుల సమక్షంలో ఇంటిని కూల్చే ప్రయత్నం చేశారు. దీన్ని జీర్ణించుకోలేక ఇంటి యజమాని కుమారుడు ఒంటిపై పెట్రోల్ పోసుకు ఆత్మహత్యయత్నంకు పాల్పడగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో అధికారులు వెనుదిగిరి వెళ్లిపోయారు.

## గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**నర్సంపేట, మే 17, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గొర్రెలు,మేకలు పెంపకందార్ల సంఘం(జిఎంపిఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గొల్లకురుమలకు రెండో విడత గొర్రెల పంపిణీ భాగంగా అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయల నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చి,ఇప్పుడు గొర్రెల పంపిణీపై ఎలాంటి కార్యాచరణ చేయడం లేదని మండిపడ్డారు.గొర్రెల కాపరుల సహకార సంఘంలకు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు. గొర్రెలకు,మేకలకు ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొర్రెల కోసం కట్టిన డిడిలను సంవత్సరం కాలం పాటు ఉంచుకొని వాపస్ ఇచ్చారని ఆయన అన్నారు.తక్షణమే ప్రభుత్వం గొల్లకురుమలకు ఇచ్చిన హామీలో భాగంగా రెండు లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలను,సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన.పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కుక్కల సతీష్, జక్క రవి, కుక్కల రాజు, నాంచారి కుమార స్వామి, జన్ను రమేష్, కావటి నరసింహారావు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ లో చోరీ....

**.. ప్రభాతవార్త నకిరేకల్ మే 17**



నకిరేకల్లో చోరీ జరిగింది స్థానికుల వివరాల ప్రకారం వీటి కాలనీలో ఇద్దరు వ్యక్తులు అద్దెకు రూములు కావాలంటూ లక్ష్మమ్మ అనే వృద్ధురాలు ఇంటికి వెళ్ళారు, ఆ ఇంట్లో ఎవరూ లేరు లేరని గమనించి వృద్ధురాలు కాళ్లు చేతులు కట్టేసి నాలుగు తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు దొంగలు, వృద్ధురాలికి తీవ్ర గాయాలవడంతో నల్లగొండ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఎస్సై లచ్చిరెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు,దొంగలను పట్టుకుంటామని అన్నారు.




## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల



**నకిరేకల్ .ప్రభాతవార్త .మే 17**

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల 12వ వార్డు లో ఉన్న .ఆమ్ జాత్ ..అనారోగ్య బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి మరియు సంఘ.పాక .హర్షవర్ధన్ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా .మరియు యేష బోయిన .సైదులు .ఏషా బో యిన .యాదమ్మ .మంగ రమేష్ వీరందరూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు మరియు దేవరకొండ బాలమ్మ అనారోగ్యంతో మరణించిన వారి మృతదేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారుఈ కార్యక్రమంలో .లింగాల వెంకన్న. కౌన్సిలర్లు .గాజుల సుకన్య .శ్రీనివాస్ .ఘర్షకోటి సైదులు .స్వామి .బానోతు వెంకన్న .వీరు. శ్రీను. తదితరులు పాల్గొన్నారు

## గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ ఖాళీలకు దరఖాస్తుల ఆహ్వానం

**డిండి, మే 17, ప్రభాతవార్త**

డిండి మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ ఖాళీల గురించి టీజీటీ, హిందీ, పిజిటి, ఇంగ్లీష్, టిజిటి, బయో జె.ఎల్ ఫిజిక్స్, జెఎల్ కెమిస్ట్రీ, జెఎల్ బాటని, జెఎల్ జువాలజీ, జేఎల్ మ్యాథ్స్ సబ్జెక్టులలో బోధించేందుకు అర్హత ఉన్నవారు ఇంట్రెస్ట్ ఉన్నవారు సోమవారం రోజు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో హాజరు కావాల్సిందిగా ప్రిన్సిపల్ శిరీష తెలిపారు. ఈ పోస్టులకు కేవలం మహిళా అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధితో కార్పొరేట్ వైద్యం

**చిట్యాల రూరల్, మే 17, ప్రభాతవార్త**



: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతోందని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ఉరుమడ్ల గ్రామానికి చెందిన అయితరాజు సాయి కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురై ఓ ఆసుపత్రిలో చికిత్స పొంది సంబంధిత పత్రాలతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆయనకు రూ. 38వేలు మంజూరు కాగా శనివారం అందుకు సంబంధించిన చెక్కును చైర్మన్ ఆగ్రామంలోని తన నివాసంలో లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎం సహాయ నిధి వరంగా మారిందన్నారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, మలిదశ తెలంగాణ ఉద్యమ నేత, పార్టీ సీనియర్ నాయకుడు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జి పట్ల జనార్దన్, జనపాల శ్రీను, మర్రి రమేష్, మాదగోని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ప్రభాతవార్త మే 17*

ఈనెల 13 నుండి జిల్లాలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న శిక్షణ కార్యక్రమాలలో భాగంగా శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆల్ఫోన్సెస్ పాఠశాలలో ఇస్తున్న శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఉద్దేశించి రిసోర్స్ పర్సన్ లకు, అలాగే జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ఇస్తున్నారు. ఈనెల 13 నుండి 17 వరకు మొదటి విడత , 20 నుండి 24 వరకు రెండవ విడత 27 నుండి 30 వరకు మూడవ విడత, మొత్తం మూడు విడతలలో శిక్షణ కార్యక్రమాలను ఇవ్వనుండగా , జిల్లా వ్యాప్తంగా ఈ నెలాఖరులోపు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగింది. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు ఇక్కడ శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్లు ఆయా పాఠశాలల పరిధిలో ఎంపిక చేసిన ప్రాంతంలో శిక్షణ ఇవ్వనున్నారు. ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఇంగ్లీషు, సోషల్ స్టడీస్ ,బయోసైన్స్, ఫిజికల్ సైన్స్, తెలుగు సబ్జెక్టులపై సెయింట్ ఆల్ఫాన్సెస్ లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయుల విద్యా బోధన పటిష్ఠం చేయటం, ముఖ్యంగా ఆయా సబ్జెక్టులకు సంబంధించి వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు శిక్షణ ఇవ్వడంతో పాటు, ప్రాథమిక స్థాయిలో ఎఫ్ ఎల్



ఎన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ కింద బోధనా ప్రక్రియలను పెంపొందించేందుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. టీచింగ్ లెర్నింగ్ మెథడ్ తోపాటు, 3 డి పద్ధతిలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వంటి వాటి పట్ల వీరికి శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని స్థాం ఖల లో ఇచ్చే శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని ఇంకా మెరుగైన పద్ధతిలో విద్యార్థులకు బోధించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు . జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కోర్స్ డైరెక్ట ర్లు నల్గొ ండ ఎంఈఓ అరుంధతి, నకిరేకల్ ఎంఈఓ నాగయ్య, చిట్యాల ఎంఈఓ సైదయ్య, తదితరులు ఉన్నారు.

# సొంత నిధులతో పిఏపల్లి మండల రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

### ప్రజా సేవే లక్ష్యం అంటూ.... మానవత్వాన్ని చాటుతున్న సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి

*పెద్ద అడిశర్లపల్లి,17 మే ప్రభాతవార్త:*

అంగడిపేట స్టేజి నుండి పీఏ పల్లి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు గత కొద్దిరోజులుగా అధ్వాన స్థితిలో ఉండడంతో పీఏ పల్లి కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి మానవత దృక్పథంతో స్పందించి తన సొంత ఖర్చులతో తాత్కాలిక మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు. ప్రతినిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు,రోడ్డు మొత్తం గుంతల మయంగా ఉండడంతో ద్విచక్ర వాహనదారులు ఈ రహదారిపై ప్రయాణించాలంటేనే భయపడుతున్నారు. 4 కిలోమీటర్ల రహదారిపై 400 గోతులు ఉన్నాయంటే ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదు. ఇంత అధ్వానంగా ఉన్నా ప్రతి నిత్యం వేలకొలది వాహనాలు ఈ రోడ్లపై ప్రయాణం సాగిస్తున్నారు, రహదారిని పట్టించుకునే నాథుడే లేకపోవడం తో దీంతో విసుగు చెందిన గ్రామ ప్రజలు, వాహనదారులు తాత్కాలిక మరమ్మతులు చేయాలని సూర్య హాస్పిటల్ డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా ఆయన వెంటనే స్పందించి



తాత్కాలిక మరమ్మతులు తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు చేపించాడు,ఇటీవల రోడ్డు నిర్మాణానికి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ చొరవతో నిధులు మంజూరు అయినప్పటికీ కొన్ని సాంకేతిక కారణాలతో కొంత జాప్యం జరుగుతుందని విషయం తెలుసుకొని అప్పటివరకు మండలం లోని ప్రజలకు,ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి తన సొంత ఖర్చుతో గుంతలను పూడ్చి వేసితాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. కొద్దిరోజులుగా గుంతల మయంగా మారిన రోడ్డును త్వరలో నూతన రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# 22 నుండి 29 వరకు ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు

### ఉదయం 9 నుండి 12 వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు పరీక్షల నిర్వహాఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహణకు జిల్లాలోమొత్తం 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుజిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ వెల్లడి

*నల్గొండ ప్రభాతవార్త మే 17*

ఈనెల 22 నుండి 29 వరకు రెండు పూటలు ఇంటర్మీడియట్ సప్లంెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దశ్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు .ఉదయం 9 నుండి 12 వరకు మొదటి సంవత్సరం పరీక్షలు ,మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు రెండవ సంవత్సరం పరీక్షలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు . పరీక్షల టైం టేబుల్ వివరాలను ఆయన తెలియచేస్తూ 22వ తేదీ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు సెకండ్ లాంగ్వేజ్ పేపర్ వన్ ఉంటుందని, మధ్యాహ్నం లాంగ్వేజ్ పేపర్ టు, 23న ఇంగ్లీష్ పేపర్ వన్, మధ్యాహ్నం ఇంగ్లీష్ పేపర్ టు, 24న ఉదయం మొదటి పేపర్ మ్యాథమెటిక్స్, బాటని, పొలిటికల్ సైన్స్, మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ బాటని,పొలిటికల్ సైన్స్ పేపర్ టు ఉంటాయని, 25న మ్యాథమెటిక్స్ పేపర్ వన్ బి, జువాలజీ పేపర్ వన్, హిస్టరీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మ్యాథమెటిక్స్ పేపర్ 2 బి, జువాలజీ పేపర్ 2, హిస్టరీ పేపర్ టు, 26న ఉదయం ఫిజిక్స్ పేపర్ వన్, ఎకనామిక్స్ పేపర్ వన్, మధ్యాహ్నం ఫిజిక్స్ పేపర్ టు, ఎకనామిక్స్ పేపర్ టు ఉంటాయని ,27న కెమిస్ట్రీ పేపర్ 1 ,కామర్స్ పేపర్ వన్, మధ్యాహ్నం కెమిస్ట్రీ పేపర్ 2 ,కామర్స్ పేపర్ టు, 28న పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ వన్, బ్రిడ్జి కోర్స్ మాథ్స్ పేపర్ వన్ ఉంటాయని, మధ్యాహ్నం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ టు, బ్రిడ్జి కోర్సు మాథ్స్ పేపర్ టు ఉంటాయని, 29 మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ వన్ ,జాగ్రఫీ పేపర్ వన్ ,మధ్యాహ్నం మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్ టు, జాగ్రఫీ పేపర్ 2 లు ఉంటాయని తెలిపారు. ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు గాను మొత్తం 36 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థులు సకాలం లో పరీక్ష కేంద్రాలకు చేరుకొని పరీక్షలకు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాక్టికల్ పరీక్షలు జూన్ 3 నుండి 6 వరకు ఉదయం 9 నుండి 12 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2 నుండి 5 గంటల వరకు నాలుగు రోజులపాటు నిర్వహించనున్నట్లు డిఐఈఓ పేర్కొన్నారు . మొదటి సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ జూన్ 9న, అలాగే 10వ తేదీ రెండు రోజులు ఉంటుందని చెప్పారు. ఎన్విరాన్మెంటల్ ఎగ్జామినేషన్ జూన్ 11న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందని ,ఎథిక్స్ హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామినేషన్ జూన్ 12న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం విద్యార్థులకు మాత్రం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.




# జిల్లా కాంగ్రెస్ పార్టీకి స్థలం కేటాయించాలి

*నల్గొండ. ప్రభాతవార్త .మే 17*



నల్గొండ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి స్థలం కేటాయించాలని కోరుతూ డిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ శనివారం కలెక్టర్ త్రిపాఠి ని ఆమె చాంబర్ లో కలిసి వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కొరకు కోర్టు ఎదురుగా ఉన్న మెలోడీ భవనం స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి , నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , చలపతిరావు ఉన్నారు.

# ఘనంగా బొడ్రాయి జలాభిషేకం మహోత్సవం

*నాగారం మే 17 ప్రభాత వార్త*

మండల పరిధిలోని ఈటూరు గ్రామం లో శనివారం బొడ్రాయి జలాభిషేకం మహోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల గుండా బొడ్రాయి నీ. ఊరేగింపు నిర్వహించారు (నాభి శిల) ప్రతిష్టాపనకు వైదికంగా బ్రహ్మశ్రీ కొండగడప హరిప్రసాద్ శర్మ పురోహితులు కాశీ లక్ష్మణ శర్మ ఆధ్వర్యంలో నాభిశిల సుబ్రమణ్య స్వామి ప్రతిష్టాపన కార్యక్రమలో గణపతి పూజ మంగళతోరణాలు పుణ్యాహ వచనం రక్షాధారణ మండప పూజలు జలాభిషేకాలు అగ్ని మదన కార్యక్రమం ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి ఇంటింటికి జలబిందులతో బొడ్రాయికి మంగళహారతులు కొబ్బరికాయలు జలాభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో తిరుమలగిరి వ్యవసాయమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతరెడ్డిరాజగోపాల్ రెడ్డి చిల్లర చంద్రమోళి గోడిశాల యాదగిరి కన్నెబోయిన యాదగిరి బిక్షపతి యాదగిరి వెంకన్న శ్రీనివాస్ ప్రవీణ్ నాగార్జున మహేష్ రమేష్ వెంకన్న ఆచార్యులు శేషగిరి వేణు శాస్త్రి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక అక్షరాస్యత" పరిజ్ఞానం అవసరం...

..కోదాడ మే 17, ప్రభాతవార్త :

విద్యార్థులకు బాల్యదశ నుండే ఆర్థిక అక్షరాస్యతా పరిజ్ఞానం, ఆర్థిక క్రమశిక్షణ విషయాలు,ఫైనాన్షియల్ లిట్రసి పై శిక్షణ అవసరమని ఆర్థిక,సామాజిక విశ్లేషకులు, ప్రభుత్వ ఉపాధ్యాయుడు బడుగుల సైదులు అన్నారు. శనివారంపట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ రైజింగ్, పాఠశాల విద్యాశాఖ సారధ్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడుతూపర్స నాలిటీ డెవలప్మెంట్ యందు విద్యార్థులకు ఫైనాన్షియల్ లిటరసీ పై ప్రాథమిక విషయాలు తెలియజేశారు. ప్రతి మనిషి నిత్యజీవితంలో డబ్బు అవసరం, డబ్బు అంటే ఏమిటి, ఆదాయం, వ్యయము, పొదుపు, సంబంధించిన విషయ పరిజ్ఞానాన్ని విద్యార్థుల నుండి ప్రశ్న సమాధాన రూపంలో తెలియజేశారు. ఒక కార్యక్రమ నిర్వహణకు బడ్జెట్ ఎలా రూపొందించుకోవాలి, తల్లిదండ్రులు ఇచ్చిన పాకెట్ మనీ తో "మనీ మేనేజ్మెంట్," 50/30/20 అవసరాలు ,సరదాలు, పొదుపు,



ఫార్ములాతో డబ్బును సద్వినియోగం చేసుకునే, "ఖర్చు చేయడం, పొదుపు చేయడం, ఇవ్వడం " ప్రాథమిక సూత్రాలను వివరించారు. పొదుపు ఎలా చేసుకోవాలి, పొదుపు చేసిన డబ్బు వలన కలిగే ఫలితం, వృధా చేయడం అంటే ఏమిటి, డబ్బులు సద్వినియోగం చేయడం, డబ్బును సంపాదించడం, ఖర్చు చేయడం, వస్తువులు వాటి స్వభావము ధరలలో మార్పులు, మార్కెట్, నాణ్యత, మనీతో మనిషికున్న సంబంధాలను స్పష్టంగా, సులభంగా, వివరణాత్మకంగా తెలియజేయడం జరిగింది. మనిషి, కుటుంబము, గ్రామం, రాష్ట్రం ,దేశం యొక్క అభివృద్ధిలో డబ్బు పాత్రను సంక్షి ప్తంగా విద్యార్థులకు అర్థమయ్యేటట్టు తెలిపారు. బాల్యం నుండి విద్యార్థి దశలోనే పొదుపు చేయటం ,ఆర్థిక క్రమశిక్షణ, పాటించటం డబ్బు విలువకు సంబంధించిన విషయ పరిజ్ఞానం అలవడితే జీవన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం, వాస్తవిక ప్రపంచంలో సమస్యల పరిష్కారం అనుసంధానానికి ఫైనాన్షియల్ లిటరసీ పరిజ్ఞానం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాల సాహితీవేత్త, రచయిత, విశ్రాంత ఉపాధ్యాయుడు పుప్పాలకృష్ణమూర్తి, డ్రాయింగ్ మాస్టర్ నిమ్మాది సురేష్, కంప్యూటర్ శిక్షకులు ఎస్. కె . ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## శబ్ద కాలుష్యం కలిగిస్తే కఠిన చర్యలు..



.కోదాడ మే 17 ప్రభాతవార్త :

ద్విచక్ర వాహనాల ద్వారా శబ్ద కాలుష్యం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలో యువకులు బుల్లెట్ వాహనాలకు హెవీ సైలెన్సర్ల ను ఉపయోగిస్తూ పెద్ద పెద్ద శబ్దాలతో కాలుష్యం చేస్తున్న 16 బుల్లెట్ ద్విచక్ర వాహనాలను పట్టుకున్నారు. అనంతరం ఆ వాహనాల సైలెన్సర్లను పట్టణం లోని పోలీస్ స్టేషన్ ఎదురుగా తొలగించి రోడ్డు రోలర్ తో ధ్వంసం చేశారు. అనంతరం మాట్లాడుతూ నిభందనలు అతిక్రమించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రత్యేక సందర్భాల్లో యువకులు సైలెన్సర్లను మార్చి పెద్ద శబ్దాలతో వాహనాలు నడిపితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువకుల్లో పరివర్తన తెచ్చేందుకు ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శివశంకర్ నాయక్, పట్టణ ఎస్ఐ రంజిత్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ సిబ్బంది ౹ ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గట్టుప్పల్,17మే,ప్రభాతవార్త:



గట్టుప్పల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ కె.రాములు అధ్యక్షత వహించారు. బాణావత్ భారతి, రాంపల్లి భాగ్యమ్మ తదితర లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గట్టుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం, పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్, రావుల పర్వతాలు, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్, మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్, మాదగోని ఆంజనేయులు, పగిళ్ల శంకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



హుజూర్‌నగర్‌టౌన్ మే 17 ప్రభాతవార్త

ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని టిఆర్ఎస్ కెవి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ అన్నారు. శనివారం కొత్త బస్టాండ్ సమీపంలో జరిగిన హుజూర్‌నగర్ - కోదాడ రూట్ ఆటో డ్రైవర్ల యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాటా ్లడుతూ ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్ల ఉనికి ప్రమాదకరంగా మారిందని, ఆటో ఫైనాన్ స్లు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికులకు ప్రభుత్వ సంక్షే మ పథకాలు అందించడంతోపాటు వారి రుణాలు మాఫీ చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన ఆటో డ్రైవర్స్ యూనియన్ కమిటి ఎన్నిక చేశారు. అధ్యక్షుడిగా ఆవుల నాగరాజు, ఉపాధ్యక్షుడిగా ఎండి. ఇబ్రహీం, కోశాధికారిగా కడెం కృష్ణయ య్య, కార్యవర్గ సభ్యులుగా నర్సి ంహ, వెంకటేశ్వర్లు, మురళిలను ఎన్నుకున్నారు.

## లాలయ్యకు జానపద పురస్కారం



చింతపల్లి,17మే,ప్రభాతవార్త:

నల్లగొండజిల్లా చింతపల్లి మండలం పికె మల్లేపల్లి గ్రామానికి చెందిన పోలే లాలయ్యకు జానపద పురస్కారం అందజేశారు. తిరుపతి శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రజా కళావేదిక డైరెక్టర్ ఆఫ్ స్టూడెంట్ వెల్ఫేర్, కల్చర్ అఫైర్స్ వారి ఆధ్వర్యంలో జరిగిన మన పల్లె జానపదం జాతర కార్యక్రమంలో లాలయ్యకు ఈ పురస్కారం లభించింది. షీల్డ్, ప్రశంస పత్రంతో సాన్మానం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి హాజరైన 300మంది జానపద కళాకారులకు పాటకు పట్టాభిషేకం చేసి సన్మానించారు. ప్రజాకళావేదిక అధ్యక్షుడు అరవ జయపాల్ మాట్లాడుతూ జానపదాలు జనజీవన రంజకాలు, జగతికి జీవనాడులు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పికె మల్లేపల్లికి చెందిన పోలే లాలయ్యకు పురస్కారం లభించడంపట్ల గ్రామ ప్రజలు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో డా. మురళీధర్, హరి సర్వోత్తమ నాయుడు, ప్రముఖ కవి, ప్రిన్సిపాల్ డా. సి. నారాయణ స్వామి, సినీ గీతా రచయిత కవి సురేంద్ర పాల్గొన్నారు.

## ఉచితంగా ఆర్గానిక్ గ్రోత్ మందుల పంపిణీ



డిండి, మే 17, ప్రభాతవార్త

డిండి పట్టణంలో ఆర్ట్ ఆఫ్ గివింగ్ పేరుతో స్థానిక వ్యవసాయ మార్కెట్ అవరణంలో రైతులకు ఆర్గానిక్ గ్రోత్ మందుల పంపిణి కార్యక్రమం చేశారు. నైబర్ గుడ్ అనే నినాదంతో ప్రొఫెసర్ అచ్యుత్ సమంత తెలంగాణ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరడంతో డిండి లో ఫెర్టిలైజర్ బాటిల్స్ పంపిణి నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. జిల్లా కో ఆర్డినేటర్ రవి నల్లగంతుల మాట్లాడుతూ రైతులకు సేవ చేయడం వారికి అండగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, సమాజంలో నిరుపేదలకు సేవ చేయడం మా బాధ్యత అని ప్రతి ఒక్కరిలో సామాజిక సేవను అలవాటు చేయడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. యువత సేవ కార్యక్రమాలు చేయడం ద్వారా సామాజిక అభివృద్ధి జరుగుతుందని కోరారు. కార్యక్రమంలో నాయకులు మొగిలి దుర్గాప్రసాద్, సేవబృందంసభ్యులు లక్షి ్మ నరసింహ

## వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ నెల్లికంటి



చండూరు,17మే,ప్రభాతవార్త:

ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు, సిపిఐ చండూరు మండల కార్యవర్గ సభ్యులు దోటి వెంకన్న తండ్రి దోటి నరసింహ ఇటీవలకాలంలో మరణించారు. శనివారం చండూరులోని వారి నివాసంలో సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మృతుడు దోటి నరసింహ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్పరాజు రామలింగయ్య, బొల్గూరి నరసింహ, సిపిఐ చండూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్‌కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య, తిప్పర్తి రాములు, సిహెచ్ ఉషయ్య, ఇరిగి సంజీవ, పల్లె శంకరయ్య, ఎండి జానీమియా, చెరుకు లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పీ శివరాంరెడ్డిని కలిసిన ప్రముఖులు



గట్టుప్పల్,17మే,ప్రభాతవార్త:

నల్లగొండ కలెక్టరేట్ భవనం వద్ద డిఎస్పీ శివరాంరెడ్డిని శనివారం గట్టుప్పల్ మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, ఫ్లోరోసిస్ పోరాట సమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గతంలో నాంపల్లి సిఐగా విధులు నిర్వహించిన సమయంలో పరిచయమైన వివిధ నేతలు, మిత్రులను ఆయన ఈ సందర్భంగా స్మరించుకున్నారు. డిఎస్పీని కలిసినవారిలో గట్టుప్పల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం, పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్, రావుల పర్వతాలు, ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్, తదితరులు ఉన్నారు.

## పిఆర్.మత్తు రహిత సమాజం కొరకు కృషి చేద్దాం

త్రిపురారం. ప్రభాతవార్త:

యువత మాదకద్రవ్యాలు, డ్రగ్స్ తదితర మత్తు పదార్థాల బారిన పడి ఆరోగ్యంతో పాటు జీవితం నాశనం చేసుకుంటుందని, వాటిని నియంత్రించేందుకు స్వచ్ఛందంగా ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ విస్తృత ప్రచారం చేపట్టాడు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తాను సామాజిక స్పృహతో సమాజ బాధ్యతగా ఈ చెడు వ్యసనాల బారిన యువత పడకుండా నియంత్రించడంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో అపాయకరమైన బొమ్మతో కూడిన



విచిత్రమైన వేషధారణతో ఫ్లెక్సీ చేత పట్టుకొని కరపత్రాలు పంచుతూ మైక్ తో సంత, జాతర తదితర జన సామర్థ్య ప్రదేశాలలో మద్యపానం, ధూమాపానం ఆరోగ్యానికి హాని కలిగించే డ్రగ్స్ వద్దు... ప్రాణమే ముద్దు సేవ్ లైఫ్ అంటూ యువతను మేల్కొల్పటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.

# మున్సిపల్ కమీ షనర్ అవినీతికి అంతం లేదా

మిర్యాలగూడ. మే 17 ప్రభాతవార్త:

వ్యాపార, వాణిజ్య పరంగా అత్యధిక పన్ను రాబడితో ఎంతో అభివృద్ధి చెందాల్సిన మిర్యాలగూడ మున్సిపాలిటీ స్థానిక మున్సిపల్ కమీ షనర్ కమీ షన్ల కంపుతో పట్టణ ప్రగతికి పాతర వేసినట్లు భారతీయ జనతా పార్టీ ( బిజెపి) పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం పార్టీ రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బంటు సైదులు, రేపాల పురుషోత్తం, చిలుకూరు శ్యాం లు మాట్లాడుతూ ప్రత్యేక అధికారి పాలనలో నడుస్తున్న మిర్యాలగూడ మున్సిపాలిటీని స్థానిక కమిషనర్ తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా, షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్మాణాలతో పాటు అక్రమ నిర్మాణాలు, అక్రమ కట్టడాలను నియంత్రించాల్సిన పట్టణ ప్లానింగ్, శానిటేషన్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు అందిన కాడికి మామూళ్లు దండుకుంటూ మిర్యాలగూడ పట్టణ ఆదాయాన్ని యదేచ్ఛగా దోచుకుంటున్నారన్నారు. అవినీతికి కేరాఫ్ అడ్డాగా మారే మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఆయా శాఖల మధ్య



సమన్వయం కొరవడి ప్రగతి కుంటుపడింద న్నారు. మున్సిపల్ పాలనను గాలికి వదిలేసి తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కమిషనర్ ని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సజ్జల నాగి రెడ్డి, సీతారాం రెడ్డి, బంటు యాదగిరి, జానకిరాం రెడ్డి, పట్టణ 1వ, 2వ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బంటుగిరి, పెద్ద బోయిన వెంకటరమణ, కొంగరి వెంకటరమణ, మూల రాజిరెడ్డి, నాయకులు బొట్టు సోములు, చిల్లంచర్ల అభి, లక్ష్మారెడ్డి, నక్క రవి, మల్లేష్ , అశోక్ ఎం. కే రెడ్డి, యాదగిరి తదితరులు న్నారు.

# అక్రమాలపై ఫిర్యాదు చేసినందుకు చంపేస్తామంటున్నారు

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితుడు

మిర్యాలగూడ.మే 17 ప్రభాతవార్త

యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేపడతామంటూ కాంట్రాక్టర్ అవతారమెత్తిన మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు అక్రమాలకు పాల్పడ్డారని,కోట్ల రూపాయలు నొక్కేశారని, వాటిపై అధికారులకు ఫిర్యాదు చేసినందుకు నన్ను చంపేస్తామంటూ తీవ్రంగా బెదిరిస్తున్నారని, రక్షణ కల్పించాలంటూ మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు రూపావత్ శివ శనివారం వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ యాదాద్రి పవర్ ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇల్లు, భూములు కోల్పోయిన 180మంది నిర్వాసిత రైతులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద శాంతినగర్ సమీపంలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రభుత్వం కేటాయించిందన్నారు. వాటి నిర్మాణం జరుపుతానంటూ కపూర తండాకు చెందిన మాజీ సర్పంచ్ భర్త రూపావత్ ఈశ్వర్, అతని కుమారుడు విజయ్ లు కాంట్రాక్టర్లుగా మారి లబ్ధిదారుల నుండి 5400 రూపాయల చొప్పున 180మంది నుండి వసూలు చేశారని, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత బిల్లులతో పాటు వాటిని చెల్లిస్తామంటూ బాండ్ పేపర్లు కూడా రాసిచ్చారని అన్నాడు. ఇంటి నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడిచినా పూర్తిస్థాయి ఐదు లక్షల బిల్లులు చెల్లించకపోగా, జీఎస్టీ కట్ అయింది అంటూ ఒక్కో లబ్ధిదారు నుండి లక్ష నుండి లక్ష ఇరవై ఐదు వేలు నొక్కేశాడని ఆరోపించాడు. ఇలా 180 మంది లబ్ధిదారుల నుండి కోట్ల రూపాయలు అక్రమంగా వెనకే , ఈ విషయంపై గ్రామస్తులతో కలిసి అనేక పర్యాయాలు అధికారులకు ఫిర్యాదు



చేసినప్పటికీ, నాయకుల అండ దండలతో అక్రమాలు బయటికి రాకుండా చేస్తున్నాడని ఆరోపించారు. ఇటీవల కలెక్టర్,సబ్ కలెక్టర్ లకు తిరిగి ఫిర్యాదు చేయడంతో తనను బెదిరించడంతోపాటు, రాత్రి ఇంటికి వచ్చే సమయంలో లారీ తో గుద్దించి చంపేస్తామంటూ తీవ్రంగా హెచ్చరిస్తున్నారని, వారి బెదిరింపులకు భయపడి ఊర్లోకి వెళ్లాలంటేనే భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు వారి నుండి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు.

# మల్లేశ్వరి కుటుంబానికి న్యాయం చేయాలి

### దళిత సంఘాలు

మిర్యాలగూడ, మే 17 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధిలోని నిడమనూరు మండలం బొక్కమంతులపహాడ్గ్రామానికి చెందిన దళిత యువతి ధర్మవరపు మల్లేశ్వరి కుటుంబానికి న్యాయం చేసి దోషులను కఠినంగాశిక్షించాలని దళిత, ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం పట్టణంలోని జ్యోతిబాపూలేభవన్లో ప్రముఖులు సామాజికవేత్త డాక్టర్ జాడి రాజు అధ్యక్షతన నిర్వహించిన దళిత, ప్రజా సంఘాల రౌంట్టేబుల్సమావేశంలో మాట్లాడిన పలువురు వ్యక్తులు మల్లేశ్వరి కేసులో ఉన్న మరో నలుగురు నిందితులను తక్షణమే అరెస్ట్చేసి బాధిత కుటుంబానికి 50లక్షల ఎక్స్గ్రేషియాతో పాటు, మూడెకరాల ప్రభుత్వ భూమి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఒక ఇల్లును ఇవ్వాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని సాగర్ ఎమ్మెల్యే జయవీర్రెడ్డి,నల్లగొండ ఎంపి కుందూరు రఘువీర్రెడ్డిలు వెంటనే పరామర్శించి ప్రభుత్వపరంగా అదుకోవాలన్నారు. మల్లేశ్వరికుటుంబానికి న్యాయం జరిగేంత వరకు దళిత, ప్రజా సంఘాల అధ్వర్యంలో ప్రత్యక్ష ఐక్య ఉద్యమాలకు అవసరమైనకార్యాచరణ చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ నాయకులు వస్కుల మట్టయ్య, మాలమహానాడు జాతీయ అధ్యక్షుడుతాళ్లపల్లి రవి, డిఎస్పి తలారి రాంబాబు, ఎంఆర్పిఎస్ నాయకులు మచ్చ కొండల్, కెవిపిఎస్ రాష్ట్ర కమిటి సభ్యులు పరశురాములు, నాయకులు దినేష్, ఎల్లయ్య, కోడిరెక్క మల్లయ్య, పోతుగంటి కాశీ,బొప్పని నగేష్, ఎస్కె గాలిబ్, జిల్లా రమేష్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.






## ధాత్రుత్వం చాటుకున్న గ్రామస్తులు

మాడుగులపల్లి, మే 17ప్రభాతవార్త

మండలంలోని, కల్వాల పాలెం గ్రామానికి చెందిన బొమ్మకంటి సైదమ్మ (50) ఇటీవల ఆరోగ్య సమస్యలతో, చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రి లో చేరగా, మెరుగైన చికిత్స కోసం వైద్యుల సలహా మేరకు హైదరాబాద్ లోని ప్రయివేట్ ఆసుపత్రి లో చేరగా,చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగ ఆ పేద మృతురాలి కుటుంబానికి ఆసరాగ గ్రామ ప్రజల సహకారం తో దహన సంస్కారాలు పూర్తి చేసినట్లు బిఆర్ఎస్ నాయకులు పోకల రాజు, మాజీ సర్పంచ్ గడ్డమీది సైదులు,నాంపల్లి జగన్, కేసాని పూర్ణయ్య, రామగిరి జానకి రామారావు, పొనుగోటి ప్రణీల్ రావు తెలిపారు.

## గద్దర్ ఫిలిం అవార్డు జ్యూరీ మెంబర్ గా మధు

మిర్యాలగూడ. మే 17 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గద్దర్ (పూర్వం నంది) ఫిలిం అవార్డ్స్ 2025 కమిటీలో జ్యూరీ మెంబర్ గా మిర్యాలగూడ వాసి సీనియర్ జర్నలిస్టు వాకిటి మధును రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. గతంలో రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థలో మేనేజర్ గా పని చేసి రిటైర్డు అయిన ఆయన రాష్ట్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుగా



కూడ ఉన్నారు. మిర్యాలగూడ డివిజన్ లో 1979వరకు ఈనాడు దినపత్రిక విలేకరిగా పని చేసి హైదరాబాద్ ఎడిషన్ లో రిపోర్టర్, సబ్ ఎడిటర్ గా పని చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర అభివృద్ది సంస్థలో మేనేజర్ గా చేరారు. ఉద్యోగ విరమణ అనంతరం ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా పని చేస్తున్నారు. అవార్డు జ్యూరీ సభ్యులుగా మధు ఎంపిక పట్ల సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, రంగా శ్రీనివాస్ పలువురు హర్షం ప్రకటించారు.

# ఘనంగా నర్సిరెడ్డి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ. మే 17 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సి రెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ల సమక్షంలో నాయకులు కార్యకర్తలతో కలిసి జన్మదిన కేక్ కోసి నర్సి రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీ సిసి నెంబర్ చిరుమరి కృష్ణయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు , మైబెల్లి, స్కైలాబ్ నాయక్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి ,నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, జిల్లా జనరల్ సెక్రటరీ చిలుకూరి బాలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిమర్రి నరసింహారావు, ఆవుల బక్కారెడ్డి, ఐఎన్టీసీ జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్.బాలు నాయక్, పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు ఇంజమూరి లలిత, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి,చల్ల వెంకన్న, చాంద్ పాషా,కంచుగట్ల లింగయ్య యాదవ్, కొమ్మన నాగలక్ష్మి మ్మ,బొంగరాల కిరణ్,కుర్ర వెంకన్న యాదవ్. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,..

# చలివేంద్రంలో పులిహోర పంపిణీ




నేరేడుచర్ల మే 17 ప్రభాతవార్త

వాసవి వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో శనివారం జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గుండా సత్యనారాయణ, పద్మావతి ల కూతురు అల్లుడు, అరుణ రాము ల పుత్రికలు సి బి ఎస్ ఇ లో శ్రావ్య పదవ తరగతి 91!! శృతి 8 వ తరగతి లో 91!! ఉత్తీర్ణులు అయిన సందర్భంగా చలివేంద్రం వద్ద పాయసము,పులిహోర పంపిణీ చేశారు, ఈకార్యక్రమములో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, జోన్ చైర్మన్ లక్ష్మీ నరసింహారావు వాసవి క్లబ్ అధ్యక్షులు అయితా కృష్ణ సుమంత్ ప్రధాన కార్యదర్శి గరిణె వాసు కోశాధికారి చెరుకు రాము వనిత క్లబ్ అధ్యక్షులు అధ్యక్షురాలు గరిణె జ్యోతి ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత మాజీ అధ్యక్షుడు ఊటుకూరు, నటరాజ్ , గూండా అరవింద్ కుమార్ కట్టమూరి మధు, అనిల్, జెగిని శ్రీను తదితరులు పాల్గొన్నారు

# రహదారిపై మురికి గుంత వెళ్ళేది ఎలా

నేరేడుచర్ల, మే 17

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ నుంచి పాత నేరేడుచర్లకు వెళ్లే రహదారిపైన పెద్ద గుంత ఏర్పడి మురుగునీరుతో నిండిపోయింది. దీంతో ఆ రోడ్డుపై సమీప గృహస్తులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారు కనీసం నడిచి వెళ్లే పరిస్థితి లేదు. డ్రైనేజీ సక్రమంగా లేక పోవడంతో డ్రైనేజీ నీరు మొత్తం రోడ్డుపైకి రావడంతో అక్కడా పెద్ద గుంతలా ఏర్పడి నీరు మొత్తం నిల్చిపోతుంది. దీంతో అటువైపు నుంచి వెళ్లే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.



# అక్రమ గో రవాణా పై చట్టరీత్యా చర్యలు

నేరేడు చర్ల మే 17 ప్రభాతవార్త



అక్రమంగా ఆవులను రవాణా చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు రాజు హెచ్చరించారు.ఆయన శనివారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద ఏర్పాటుచేసిన అంతర్ రాష్ట్ర చెక్ పోస్టును తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి గోవులను తరలిస్తున్నారని వాటి నియంత్రణతో పాటు నకిలీ విత్తనాలను అక్రమంగా ధాన్యాన్ని తరలించకుండా ఉండేందుకు ఈ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతిరోజు ఒక ఏఎస్ఐ తో పాటు నలుగురు కానిస్టేబుల్ ఈ చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తారని తెలిపారు. వచ్చే వాహనాల స్పీడును తగ్గించి ఆపాలంటే స్టాపర్లు అవసరం ఉంటాయని. చెక్ పోస్ట్ వద్ద స్టాపర్లను ఏర్పాటు చేయాలని ఎస్ ఐ రవీందర్ కు ఫోన్ లో సమాచారం అందించారు. వచ్చే ప్రతి వాహనాన్ని ఆపి క్షుణ్ణంగా తనిఖీ చేయాలని చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులనుఆదేశించారు.

# గోపి కుటుంబానికి శ్రీలతారెడ్డి ఆర్థిక సహాయం



హుజూర్‌నగర్‌టౌన్ మే 17 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన బిజెపి బూత్ అధ్యక్షుడు పురాణం గోపి ఇటీవల మరణించగా శనివారం వారి కుటుంబ సభ్యులను బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి పరామర్శించి వారి కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అంబళ్ల నరేష్‌గౌడ్,నాయకులు ఉమామహేశ్వరరావు, కోటిరెడ్డి,కొండా హరీష్‌గౌడ్,గుండా గోపి,కంటు నాగరాజు,నాగే ంద్రచారి, మేళ్లచెరువు లక్ష్మణ్,బల్వంత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతబండ పాఠశాలకు ప్రహరీ గోడ లేక ఇక్కట్లు

నేరేడుచర్ల మే 17 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలోని చింతబండ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో సిబ్బంది విద్యార్థులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు, ఈ పాఠశాల పట్టణానికి చివరన పంట పొలాల మధ్యలో ఉండడం వలన ప్రహరీ గోడ లేకపోవడంతో పాములు , తేళ్ల విషపురుగులు తరగతి గదిలోకి ప్రవేశించే అవకాశం ఉంది, అంతేకాకుండా వర్షాకాలంలో పాఠశాల ఆవరణ మొత్తం బురద మయమై విద్యార్థులు సిబ్బంది తరగతి గదులలోకి వెళ్లలేని పరిస్థితి, ప్రహరీ గోడ లేక పాఠశాలకు రక్షణ లేకపోవడంతో రాత్రి సమయంలో పలువురు పలు రకాలుగా అసాంఘిక కార్యకలాపాలకు ఉపయోగించుకుంటున్నారు, ప్రభుత్వం కార్యాలయాలకు సమీపంలో, ఎంఆర్ సి భవనం వెనక ఉన్న ఈ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి రక్షణ కల్పించాలని విద్యార్థులు తల్లిదండ్రులు సిబ్బంది ఉన్నతాధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు

# రహదారిపై కంకర -ప్రమాదాల బారిన ప్రయాణికులు

నేరేడుచర్ల మే 17 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో జాన్ పహాడ్ రహదారిపై కంకర ఇసుక కుప్పలు పోయడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు, ఈ గ్రామంలో నూతన గృహాలు నిర్మిస్తున్న వారు రహదారిపైనే కంకర ఇసుక కుప్పలు నిల్వ చేయడంతో గమనించని వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు, నేరేడుచర్ల, పాలకీడు మండలాలకి ప్రధాన రహదారి కావడం ప్రతినిత్యం ఈ రెండు మండలాల ప్రజలు నేరేడుచర్లకు ఇతర ప్రాంతాలకు ఈ రహదారి గుండానే ప్రయాణిస్తుంటారు, ఈ కంకర కుప్పల సమీపంలోనే మూలమలుపు ఉండడం ఎదురెదురుగా వచ్చే వాహనాలు సక్రమంగా కనిపించకపోవడం, రాత్రి సమయంలో కంకర ఇసుక కుప్పలు గమనించక ప్రయాణికులు వాహన చోదకులు ప్రమాదాల బారిన పడతు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, వెంటనే స్థానిక గ్రామపంచాయతీ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకొని రహదారిపై కంకర ఇసుక కుప్పలను తొలగించాలని ప్రయాణికులు వాహన చోదకులు కోరుతున్నారు

# డప్పు కళాకారుడు సతీష్ కు సన్మానం



నేరేడుచర్ల మే 17 ప్రభాతవార్త

పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనేరేడుచర్ల లో వేసవిశిక్షణశిబిరం విద్యార్థులకు డప్పుదరువుతో అలరించిన ప్రముఖ డప్పు కళాకారుడు అమరవరపు సతీష్ ని శనివారం ఘనంగా సన్మానించారు, నేరేడుచర్ల వాసవి క్లబ్ అధ్యక్షులు అయిత కృష్ణ సుమంత్ జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ నరసింహారావు కార్యదర్శి గరిణెవాసు, కోశాధికారి చెరుకు రాము వనిత క్లబ్ అధ్యక్షురాలుగరిణె జ్యోతి కార్యదర్శి చెరుకు కవిత జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గూండా సత్యనారాయణ కట్టమూరి మధులు అనంతరం విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు ,ఈ ఈ సందర్భంగా మండల విద్యాధికారి పొట్లూరి సత్యనారాయణ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు లుమాట్లాడుతూ విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరంలో స్వేచ్ఛగా వారి వారి అభిరుచుల మేరకు ఆటలు, కళలు యోగ ధ్యానం తదితర సహపాఠ్య కార్యక్రమాల అభ్యసనంలో చురుకుగా పాల్గొనడం అభినందనీయమని తన "డప్పు దరువుకి కళతో ఈప్రాంతానికి గుర్తింపు తెస్తున్న అమరవరపు సతీష్ శిబిరానికి హాజరై విద్యార్థులకు డప్పుదరువు మెలకువలు నేర్పడం సంతోషకరమని విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి సాంస్కృతిక ప్రగతి సైతం అవసరమన్నారుఈ కార్యక్రమంలో ముఖ్య శిక్షకులు ఎం యాదగిరి ఉపాధ్యాయులు ఎం సైదులు ఎం బాలు లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు




# వైభవంగా శ్రీవేంకటేశ్వరుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు మే 17 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలకృష్ణ ఆలయంలో శనివారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవములు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, పంచామృత అభిషేకములు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనములను సరఫరా చేయాలి

మేళ్లచెరువు మే 17 ప్రభాతవార్త



మేళ్లచెరువులో శనివారం విత్తనముల దుకాణములను సిఐ రజితారెడ్డి,ఎస్ఐ పరమేష్, వ్యవసాయ అధికారి జూకోట్ పద్మలు పరిశీలించారు. సిఐ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనములను సరఫరా చేయాలని అన్నారు. పంటలు ఇంటికి వచ్చేంత వరకు విత్తనముల ఖరీదు బిల్లులను,ఖాళీ ప్యాకెట్లను రైతులు భద్రపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాలలో పోలీస్‌శాఖ, వ్యవసాయశాఖ సిబ్బంది, దుకాణందారులు, రైతులు పాల్గొన్నారు.

# వేసవిలో మొక్కలను ఎండిపోకుండా చూడాలి

మేళ్లచెరువు మే 17 ప్రభాతవార్త



మండలంలోని రేవూరు గ్రామంలో శనివారం నర్సరీలను, హరితహారం మొక్కలను, ఉపాధి హామీ పనులను, మంచినీటి పథకాలను, మంచినీటి ట్యాంకులను, పల్లెప్రకృతి వనాలను, సెగ్రిగేషన్ షెడ్లను ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ పరిశీలించారు. వేసవిలో మొక్కలను ఎండిపోకుండా చూడాలని, నర్సరీలలో మొలకలు రాని బ్యాగుల్లో తిరిగి కొత్త విత్తనాలు నాటాలని, మొక్కలను సిద్ధం చేయాలని, మొక్కల సస్యరక్షణ చర్యలు శ్రద్ధగా చేపట్టాలని,ఎదుగుదలకు కృషి చేయాలని, ఉదయం, సాయంత్రం నీరు పోయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శి కాంపాటి వెంకటేశ్వర్లు, పంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# దోమలను నివారించి డెంగ్యును నిర్మూలించాలి

మేళ్లచెరువు మే 17 ప్రభాతవార్త

స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం జరిగిన మండల స్థాయి వైద్యసిబ్బంది సమావేశంలో డాక్టర్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ ప్రతిఇల్లు, ప్రతి బజారు, పరిసరాలు, పరిశుభ్రత పట్ల వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి దోమలను పూర్తిస్థాయిలో నివారించి డెంగ్యు వ్యాధిని సంపూర్ణంగానిర్మూలించాలని కోరారు. డెంగ్యు కారక దోమలు నిల్వ నీటిలో వృద్ధి చెందుతాయని, ఇండ్లలో పాత టైర్లు, పూలకుండీలలో, వాడేసిన కొబ్బరి బోండాలలో, పాత డ్రమ్ములు, నీటి ట్యాంకుల్లో, నిల్వ ఉన్న మురికి నీటిలో దోమలు గుడ్లు పెట్టి వృద్ధి చెందుతాయని అన్నారు. పగటిపూట కుట్టే దోమల వల్ల డెంగ్యు, చికెన్ గున్య, మలేరియా, బోద కాలు, మెదడువాపు వ్యాధులు వస్తాయని, హెచ్‌ఎస్ రకానికి చెందిన ఆడ దోమ కుడితే డెంగ్యు జ్వరం వస్తుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు ప్రతిరోజూ జ్వరం కేసులు సర్వే నిర్వహించాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కోరారు. ఇంటి ముందు, మురుగు కాలువలలో నీరు నిల్వ లేకుండా చూడాలని, ప్రజలకు వివరించాలన్నారు.ఈ సమావేశంలో రాజకుమార్, వినోద, బండెల రాములు, రాజేష్, శ్రీనివాసరెడ్డి,రాంబాబు, సరిత, మమత, సుధ

## రైళ్ల హాల్టింగ్ కోసం జీఎంకు వినతి



..ఆలేరు మే 17 ప్రభాతవార్త

దక్షి ణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శనివారం ఆలేరు మండలం కొలనుపాక జైన దేవాలయాన్ని సందర్శించారు. తన ఇష్ట దైవమైన మహావీరునికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలయ సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆలేరు రైల్వే స్టేషన్ చేరకున్న అరుణ్ కుమార్ జైన్ స్థానిక అఖిలపక్ష నాయకులు, రైల్వే ప్రయాణీకుల పోరం ప్రతినిధులు కలిశారు. నియోజకవర్గ కేంద్రంగా ఉన్న ఆలేరులో దక్షి ణ్, పద్మావతి, మచిలీపట్నం ఎక్స్ ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని వినతి పత్రం అందజేశారు. ఇందుకు జీఎం సానుకూలంగా స్పందింవచారని, రైళ్ల హాల్టింగ్ విషయమై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారని అఖిలపక్షం కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం విలేకరులతో చెప్పారు. ఈ కార్యక్రమం లో కుండె సంపత్, ఎండీ సలీం, చెక్క వెంకటేష్, ఎం.సాంబిరెడ్డి, బాంబే రవి, సముద్రాల సత్యం, తదితరులు ఉన్నారు.

## సహకార సంఘాలను రైతులు



## సద్వినియోగం చేసుకోవాలి

*గరిడేపల్లి మే 17 ప్రభాతవార్త :*

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని రాయని గూడెం సింగిల్ విండో చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ కోరారు. కీతవారిగూడెంలో ఉన్న సంఘం కార్యాలయంలో శనివారం సహకార సంఘం పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన రుణాలకు సంబంధించిన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంఘం పరిధిలో రైతులకు దీర్ఘకాలిక రుణాల కింద 26 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. రైతులు మంజూరైన రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు బల్దూరి అంజయ్య, దాసరి నర్సమ్మ, బొల్లేపల్లి రామనాథం, సీఈవో నిడికొండ కనకయ్య, సిబ్బంది కాత్రేవుల లక్ష్మయ్య, దొంగరి శ్రీనివాస్, పాలెల్లి అంజయ్య, నకిరేకంటి సాయిలు, కేశగాని హరీష్, రైతులు ముత్తినేని సోమయ్య, గుండు సైదయ్య, చింతలకోటయ్య, జుట్టుకొండ రమేష్, బొల్లేపల్లి సరిత, గురుమూర్తి



తదితరులు పాల్గొన్నారు.

## సుద్దాలకు శుభాకాంక్షలు తెలిపిన నేస్తం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 17*

పాలుతాగే పసి పిలగాడిలాగే ఉరకలెత్తే ఉత్సాహంతో పనిచేస్తూ దశాబ్దాలుగా కలంతో పాటలతో సామాజిక స్ఫూర్తిని వెదజల్లుతు గాయాల గేయాన్ని విరచించిన పాటతో మాటల తూటా సుద్దాల అశోక్ తేజ పుట్టినరోజు సందర్భంగా శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు నేస్తం స్వచ్ఛంద సంస్థ సభ్యులు. నేస్తం సంస్థ విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పిస్తున్న కార్యక్రమలకు సంబంధింత కొత్త బ్రోచర్ ను అందజేసి శాలువాతో సత్కారించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥టీజీ లింగం

## గంధ మల్ల రిజర్వాయర్ పై రైతులతో ప్రజాభిప్రాయ సేకరణ



*తుర్కపల్లి, మే17 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ డివో కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తుర్కపల్లి మండలం గంధ మల్ల రిజర్వాయర్ పై గంధ మల్ల రైతులతో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎవరికి అన్యాయం జరగకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారాన్ని అందజేస్తామని అన్నారు .1.41 టీఎంసీల రిజర్వాయర్ కు సుమారు 1000 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉంటుందని అన్నారు. అందుకోసం సుమారు 2000 మంది రైతుల భూములను సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రైతులకు న్యాయమైన నష్టపరిహారాన్ని అందజేస్తుందని, రైతులు ఎలాంటి అపోహలు చెందవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి జయశ్రీ, తహసిల్దార్ దేశ నాయక్, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, ఆర్ ఐ లు జహంగీర్, రఘు రామారావు, ఇరిగేషన్ శాఖ అధికారులు, గంధ మల్ల గ్రామ రైతులు పాల్గొన్నారు

## మాజీ మంత్రులను కలిసిన మాజీ మున్సిపల్ చైర్మన్

*ఆలేరు, మే 17 ప్రభాతవార్త*



మ్తాజీ మంత్రులు హరీష్ రావు కేటీఆర్ ను శనివారం ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ బంధువులు నిర్వహిస్తున్న వివాహానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కె జస్వంత్, వస్పరి రాజకుమార్, సోషల్ మీడియా కన్వీనర్ కటకం బాలరాజు, అరిగే చంద్రశేఖర్, పాల్గొన్నారు

## హనుమాన్ మాలాధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ

*ఆలేరు, మే 17 ప్రభాతవార్త*



ఆ్తలేరు పట్టణంలోని బీరప్ప దేవాలయంలో శనివారం హనుమాన్ మాల ధారణ పాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఆగ్రో ఇండస్ట్రీస్ అధినేత ఇల్లందుల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మొరిగాడి మల్లేష్ గౌడ్, సముద్రాల వివేక్, పత్తి వెంకటేష్, పంతం కృష్ణ, బంద్రు సిద్దులు, జల్లి మహేష్, బంద్రు చంద్రం, బేతి వెంకటేష్,ఏగ్గిడి ఆంజనేయులు, బంద్రు శివ, బంద్రు ఉదయ్,దుడుక మహేష్, ఆలేటి ఎలందర్, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్యానికి అండగా ఆపద్బాంధవ

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 17*

ఆపద్బాంధవ్ ఫౌండేషన్‌కు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా ప్రతి నెల ఒకరికి వైద్య ఖర్చులు అందించి అభయ హస్తాన్ని అందిస్తూ అండగా నిలుస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా మే నెలకు సంబందించి కిడ్ని వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన యాకుబ్ అమీనబిల 11 సంవత్సరాల కూతురు ఆమ్మకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.33000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఫౌండేషన్ జనరల్ సెక్రటరి జక్కల స్వప్న యాదవ్, ట్రెజరర్ శ్రీకాంత్ చారి, నల్గొండ టాక్స్‌మెన్ అర్జున్‌లు ఆర్థిక సహాయాన్ని చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు.

## యాదగిరి గుట్ట వార్త



## మాలాధారణతో గ్రామాల్లో పెరిగిన ఆధ్యాత్మిక చింతన



*రాజాపేట, మే 17 ప్రభాతవార్త*

హనుమాన్ మాలాధారణతో గ్రామాల్లో భక్తి ఆధ్యాత్మిక చింతన పెరిగిపోయిందని, ప్రజల, గ్రామాల క్షేమం కోసం ఇలాంటి పూజా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం బసంతాపురం గ్రామంలో హనుమాన్ మాలాధారణ భక్తులు నిర్వహించిన హోమం గణపతి పూజా కార్యక్రమంలో మాట్లాడారు. మాల ధారణ, పూజా కార్యక్రమాలతో గ్రామాలలో శాంతి,సౌభాగ్యం నెలకొంటుందన్నారు. అంతకుముందు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదం అనంతరం బీర్ల ఐలయ్యను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, యువజన విభాగం నియోజకవర్గ నాయకులు ఇంజ నరేష్, నమిల కేదారి, కళ్లెం పాండు, పాండవుల బసవరాజ్ గౌడ్, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, కాకర్ల శ్రీకాంత్, కాకర్ల సుధాకర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన ప్రభుత్వ విప్


*రాజాపేట, మే 17 ప్రభాతవార్త*



కాల్వపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కళ్ళెం బిక్షపతికి ఇటీవల గుండె ఆపరేషన్ కాగా ప్రభుత్వ వీప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమం లోకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేమీలే మహేందర్ గౌడ్, యుత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్ , ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాల్ రాజు గౌడ్, కళ్ళెం పాండు, గ్రామ శాఖ అధ్యక్షులు కాకల్ల శ్రీకాంత్, బసవరాజు గౌడ్ , రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరేణి నవీన్ కుమార్, కాకల్ల సుధాకర్, కోల్లురీ శ్రవణ్ కుమార్, రావుల హరిబాబు, గాంధాల సిద్ధులు, ఇంజ శ్రీరాములు ,పెంట దామోదర్, వట్టిపల్లి పోచయ్య, కళ్ళెం యాదగిరి లున్నారు

## వారంలోగా పూర్తిగా ధాన్యం కొనుగోలు చేయాలి

*రాజాపేట మే 17 ప్రభాతవార్త*



వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వారంలోగా రైతుల నుండి పూర్తిగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి ఆదేశించారు. శనివారం ం బొందుగుల, రేనికుంట, బేగంపేట గ్రామాల పరిధిలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. బొందుగుల, రేణిగుంట గ్రామాలలో ధాన్యం రాశులు ఎక్కువగా ఉన్న విషయాన్ని ఆయన గమనించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని, తరలింపు విషయంలో జాప్యం ఉండకూడదు అన్నారు. పారుపల్లి గ్రామ సమీపంలో ఉపాధి కూలీలతోమాట్లాడుతూ పిల్లల్ని మంచిగా చదివించాలని, పనులకు పంపకూడదని తెలిపారు. ఉపాధి కూలీ పనులు జరుగుతున్న తీరను అడిగి తెలుసుకున్నారు. ఆర్డిఓ వెంట తహసిల్దార్ ఇంద్రాకర్ అనిత, వ్యవసాయ అధికారిని పద్మజ, ఆర్ఐ నర్సింలు, పిఎసిఎస్ సీఈవో సిల్వేరు చంద్రశేఖర్ గౌడ్, ఉన్నారు.

# ఇంటర్ అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం చేశామని సూర్యాపేట జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి భాను నాయక్ తెలిపారు శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సిఎస్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ఓరియంటేషన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు జిల్లాలో ఈనెల 22వ తేదీ నుంచి ఫస్ట్ ఫేస్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు విద్యార్థులు మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం ఫెయిల్ అయిన వారు మరియు ఇంప్రూవ్మెంట్ రాసే విద్యార్థులు 8600 మంది ఉన్నారని తెలిపారు వారికోసం ఇరవై ఒక్క పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి కేంద్రానికి సిఎస్డివోలను నియమించామన్నారు జిల్లాలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అధికారులకు సూచనలు చేశామన్నారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో 8 పరీక్షా కేంద్రాలు కోదాడలో ఐదు పరీక్షా కేంద్రాలు హుజూర్నగర్ లో రెండు తుంగతుర్తి రెండు, మఠంపల్లి నేరేడుచర్ల తిరుమలగిరి మఠంపల్లి లో ఒక్కొక్క పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసినట్లు వివరించారు. వివిధ పరీక్ష కేంద్రాలకు నియమించిన అధికారులు పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలన్నారు పరీక్షల తండ్రి కోసం రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, నలుగురు సిట్టింగ్ స్క్వాడ్లను నియమించమన్నారు ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలు ద్వారా పరీక్షల నిర్వహణను తనిఖీ చేస్తామని చెప్పారు జిల్లా కలెక్టర్ చైర్మన్గా ఏర్పాటు చేసిన జిల్లా పరీక్షల కమిటీ ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తామన్నారు. విద్యార్థుల కోసం తాగునీరు, పరీక్ష హాల్లో ఫ్యాన్లు టాయిలెట్ సౌకర్యాలు పరీక్షల అధికారులు చూడాలన్నారు తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిన కళాశాలలకు ఇప్పటికే తగు సూచనలు చేశామన్నారు ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ కృష్ణ ఆదిత్య , జాయింట్ సెక్రెటరీ ఆదేశానుసారం జిల్లాలో 15 రోజుల పాటు ఆన్లైన్ తరగతులు, అధ్యయన తరగతులు పరీక్షలు వచ్చే ముఖ్యమైన ప్రశ్నల వివరాలు ఫెయిల్ అయిన విద్యార్థులకు తెలిపి పరీక్షలకు సిద్ధం చేశామన్నారు ఇప్పటికీ కళాశాలలో ఆన్లైన్ తరగతులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు ఎండాకాలం కావున విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఆయా కళాశాలలకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిసి సభ్యులు సీనియర్ ప్రిన్సిపల్ రాజమోహన్ సీనియర్ అజ్ఞాపకులు జి లక్ష్మయ్య నడిగూడెం ప్రిన్సిపల్ విజయ నాయక్, జి జే ఎల్ ఏ జిల్లా అధ్యక్షుడు వి డి ఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

# సుపత్రుల రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించిన వైద్య బృందం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సూర్యాపేట జిల్లా కేంద్రంలో అనుమతి లేని ఆసుపత్రుల నిర్వహణ, అర్హత లేకుండా డాక్టర్లుగా చలామణి అవుతున్న వ్యవహారం కొద్ది రోజులుగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. జిల్లా వ్యాప్తంగా తనిఖీ బృందాలు ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేస్తూ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ఆసుపత్రులకు నోటీసులు కూడా జారీ చేశారు. పలువురుపై కేసులు నమోదు చేశారు. కేసులకు సంబంధించిన విషయంలో లంచం అడిగారని ఇరువురు పోలీసు అధికారులను ఏసీబీ అధికారులు విచారించి లంచం అడిగినట్లు రుజువు కావడంతో కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే అర్హత లేని డాక్టర్లు అనుమతి లేని ప్రైవేటు ఆసుపత్రుల వ్యవహారం రోజురోజుకు తీవ్రస్థాయికి చేరుతుండడంతో జిల్లా కలెక్టర్ కూడా సీరియస్ గా తీసుకొని చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం పలు అనుమతి లేని ఆసుపత్రులకు నోటీసులు జారీ చేయడంతో పాటు సీజ్ కూడా చేశారు. అందులో భాగంగానే జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారము డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ బృందం తనిఖీలు చేపట్టింది. ప్రైవేటు ఆసుపత్రులకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలను డాక్టర్లకు సంబంధించిన అర్హతల సర్టిఫికెట్స్ ను బృందం సభ్యులు పరిశీలించారు. ఆపిల్ స్కానింగ్ సెంటర్, శరత్ కార్డియాక్ సెంటర్, సాయి గణేష్ ఆసుపత్రి, శ్రీకృష్ణ ఆసుపత్రులకు సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలను, డాక్టర్లకు సంబంధించి అర్హతల సర్టిఫికెట్స్ వైద్య బృందం పరిశీలించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం విలేకరులకు తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ బృంద సభ్యులు డాక్టర్ రాథోడ్, డాక్టర్ సుమిత్ర రాణి, శ్వేతా మోహన్ రిజిస్ట్రేషన్ పత్రాలను, డాక్టర్ల అర్హతల సర్టిఫికెట్లను పరిశీలించారు. నివేదికలను రాష్ట్ర ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవిచంద్ర నాయక్ అందజేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. అక్కడ పరిశీలన అనంతరం ప్రిన్సిపుల్ సెక్రటరీకి తదుపరి చర్యల నిమిత్తం అందజేయనున్నట్లు రాష్ట్ర బృందం అడిషనల్ డైరెక్టర్ రాథోడ్ తెలిపారు.

# ప్రపంచ హైపర్ టెన్షన్ కార్యక్రమాలు ప్రారంభం

తుంగతుర్తి . మే 17. ప్రభాతవార్త,

హైపర్‌టెన్షన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హైపర్ టెన్షన్ అవగాహన కార్యక్రమాలను శనివారం ప్రారంభించిన డాక్టర్ లింగమూర్తి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైపర్ టెన్షన్ అంటే రక్తపోటు అని అర్థం రక్తపోటుతో అనేక అనర్థాలు ఉంటాయని అన్నారు. గ్రామాలలో హైపర్ టెన్షన్ పై నెల రోజుల అవగాహన. స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభించాలి అన్నారు. ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, రావులపల్లి శిబిది, వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి. ఆధ్వర్యంలో 17 మే నుండి 16 జూన్ 2025 వరకు నెల రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ సందర్భంగా, అన్ని సబ్ సెంటర్ లలో ప్రతి రోజు శిబిదిలు మరియు సబ్ సెంటర్లలో బీపీ స్క్రీనింగ్ శిబిరాలు నిర్వహించడం. హైపర్ టెన్షన్ గురించి అవగాహన, నియంత్రణ మరియు నివారణపై సమాచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఆరోగ్య విద్యా సమావేశాలు – పౌష్టికాహారం, వ్యాయామం, మందుల వినియోగం మరియు బీపీ నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలి అన్నారు. ఆశ వర్కర్లు, ఏ ఎన్ ఎం ల సహకారంతో గ్రామ స్థాయిలో కార్యక్రమాల నిర్వహించాలని అన్నారు. నిర్వహించిన కార్యకలాపాలపై నివేదికను 25 జూన్ 2025 లోగా జిల్లా కార్యాలయానికి సమర్పించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి రీ రవికుమార్, ఫార్మసిస్ట్ శోభారాణి, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న, ఎల్ డి కంప్యూటర్ నవీన్ కుమార్, యు డి సి శాంసన్, ఆకార భాస్కర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త



## పార్టీ కోసం తన ఆస్తుల సైతం త్యాగం చేసిన సుధాకర్ రెడ్డి కి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలి

నూతనకల్..మే 17 ప్రభాతవార్త.



.మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగం సుధాకర్ రెడ్డి కి మరొకసారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇవ్వాలని మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని, జిల్లా సీనియర్ నాయకులను కోరారు .శనివారం మండల పరిధిలోని అలుగునూర్ గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు సాగిన,కాంగ్రెస్ పార్టీ విపత్కర సమయాలలో ఉన్నప్పుడు కూడా వెనుకంజ వేయకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులలో ఏమాత్రం ఉనికి తగ్గకుండా, ఓటు బ్యాంకును కాపాడుకుంటూ వచ్చిన నాయకుడు నాగం సుధాకర్ రెడ్డి అని,పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కాదు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా పార్టీ కోసం పనిచేసేవాడు అసలైన నాయకుడని,అలాంటి లక్షణాలు కలిగిన వ్యక్తి కే నాయకుడిగా ఉండే హక్కు ఉంటుందని కావున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం,జిల్లా సీనియర్ నాయకులు,పెద్దలు మరల నాగం సుధాకర్ రెడ్డి కే మండల అధ్యక్ష పదవిని ఇచ్చి మండల కాంగ్రెస్ పార్టీకి న్యాయం చేయాలని అలాంటప్పుడే మండల కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథంలో ఉంటుందని కావున వారినే నాయకుడిగా నియమించాలని వారు కోరారు.

## ధాన్యం కొనుగోళ్ళ ను వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

మోతె మే 17 ప్రభాత వార్త.



.ధాన్యం కొనుగోళ్ళ ను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అధికారులను ఆదేశించారు.శనివారం మండలంలోని రావిపహాడ్,భీక్యాతండా , కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లావణ్య,ఎ ఓ అరుణ రెడ్డి, ఎ పి యం వెంకయ్య, ,ఏ ఈ ఓ ఝాన్సీ రాణి, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్,సెంటర్ ఇంచార్జి రామకృష్ణ, యమున, సంఘం సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ,వయోవృద్ధులు సహాయ ఉపకరణాలకు దరఖాస్తు చేసుకోవాలి

తుంగతుర్తి . మే 17.ప్రభాతవార్త.

దివ్యాంగులు వయోవృద్ధులు సహాయ ఉప కరణాలకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కే నరసింహారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో ఉన్న మండలాలలో దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు దివ్యాం గులకు ,వయోవృద్ధులకు ప్రభుత్వ రంగ సంస్థ వారి సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ దరఖాస్తులను అలింకో సంస్థ వారు పరిశీలించి అర్హత కలిగిన దివ్యాంగులకు, వయోవృద్ధులకు సహాయ ఉపకరణాలు అందిస్తారని అన్నారు .మొత్తం ఇప్పటివరకు 150 అర్హత ఉన్న దరఖాస్తులు వచ్చాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషు కుమార్ ,సిడిపిఓ శ్రీజ, సూపర్వైజర్స్ మంగమ్మ, ఖైరున్నిషా, ప్రమీల ,అలింకో సాఫ్ట్ రష్మీ రంజన్ ,రాజా బాబు ,సాయి ,సంజీవ ,వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# డీఎంహెచ్వో పై సమగ్ర, పారా దర్శక విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి

## అనం తుల మధు తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

*సూర్యాపేట టౌన్, మే 17, ప్రభాతవార్త:*

శనివారం సూర్యాపేట జిల్లా డీఎంహెచ్ఓ పై వచ్చిన ఆరోపణల పై జిల్లా కలెక్టరేట్ కి విచారణ కై వచ్చిన విచారణ కమిటీ సభ్యులు డాక్టర్ రాథోడ్ అడిషనల్ డైరెక్టర్ పబ్లిక్ హెల్త్ హైదరాబాద్ కి తెలంగాణ యువజన సంఘము ఆధ్వర్యంలో శనివారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ లో కలిసి అనుమతులు లేని అర్హతలు లేని హాస్పిటల్స్, స్కానింగ్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ నిరక్ష్యపూరితంగా, బాధ్యత రహిత్యంగా కొన్ని ప్రయివేటు హాస్పిటల్స్ స్కానింగ్ సెంటర్ లకు ఎన్ ఎం సి చట్టం, పి సి పి ఎన్ డి టి చట్టాలను ఉల్లంగిస్తూ ఇష్టం వచినట్లు పర్మిషన్ లు ఇవ్వటం, ఆపిల్ స్కానింగ్ సెంటర్ కి రెన్యూవల్ చేయడం పై కొన్ని ఆధారాలతో సహా శనివారం విచారణ కమిటీ సభ్యులకు డి ఎం హెచ్ ఓ కోట చలం పై ఫిర్యాదు చేయటం



జరిగింది. డీఎంహెచ్వో కోట చలం పై సమగ్ర, పారదర్శక విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విచారణ కమిటీ సభ్యులను కోరటం జరిగింది. ఈ కార్యక్రమం లో గిరిజన శక్తి రాష్ట్ర నాయకులు దారావత్ వెంకటేష్ నాయక్, టి ఆర్ వి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు బంటు సందీప్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు వడ్డేపల్లి సందీప్, జిల్లా అధ్యక్షులు నాగయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డికి మంత్రి పదవిపై ఉన్న ద్యాస ప్రజా సమస్యలపై లేదు

*చౌటుప్పల్, మే 17 ప్రభాతవార్త*

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవిపై ఉన్న ధ్యాస ఈ ప్రాంత ప్రజల సంక్షేమంపై లేదని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఆరోపించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఆయన శనివారం పట్టణంలో పర్యటించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు కల్పించిన మౌళిక సదుపాయాలు, ధాన్యం కాంటాలు, తదితర అంశాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. గత 15 రోజుల క్రితం ధాన్యం విక్రయించుకునేందుకు తీసుకువచ్చినా నేటికీ కాంటాలు వేయలేదని, గత 20 రోజుల క్రితం కాంటాలు వేసినా నేటికీ వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రూ.20 కోట్లు మంజూరు చేసిశామని, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు గడుస్తున్నా నేటికీ ఆ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా పనుల పురోగతి లేకపోయిందన్నారు. సర్వీసు రోడ్డులో నాణ్యతా ప్రమాణాలను విస్మరించి డ్రైనేజి కాలువ చేపట్టారని, మోటార్ సైకిల్ ఎక్కితేనే పగిలిపోయే విధంగా ఉందన్నారు. పట్టణంలోని పెద్ద డ్రైనేజి కాలువ నిర్మాణం కోసం నిదులు మంజూరు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం నేటికీ ఆ పనులు



చేపట్టడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. ఏ పరంగా చూసినా నాటి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పనులే తప్పా నేటికీ రూపాయితో అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. రాజగోపాల్‌రెడ్డి ఎమ్మెల్యేగా ముందు ఈ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ఆయన హితవు పలికారు. ప్రభుత్వ కార్యాలయాలు నేడు కాంగ్రెస్ కార్యాలయాలుగా మారాయని, అతిగా వ్యవహారించే అధికారులు తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గిర్కాటి నిరంజన్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఊడుగు మల్లేశం, ఢిల్లీ మాధవరెడ్డి, టి.మల్లేశం, సుర్కంటి రాంరెడ్డి, పర్వతాలు, నలపరాజు రమేష్, ఆరుట్ల లింగస్వామి, జెజె.రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొలేకనే తప్పుడు ఆరోపణలు

*చౌటుప్పల్, మే 17 ప్రభాతవార్త*

మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిరంతరం పాటుపడుతున్నాడని, రాజకీయంగా ఎదుర్కొలేకనే మాజీ ఎమ్మెల్యే తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని పలువరు కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శనివారం మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంటకయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి తదితరులు విలేకర్లతో మాట్లాడుతూ నిత్యం ఈ ప్రాంత ప్రజలతో మమేకమై అభివృద్దిలో అగ్ర స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్న తరుణంలో ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూసి తట్టుకోలేకే ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో ప్రజా ఆగ్రహంలో బిఆర్ఎస్ కొట్టుకపోవడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో మాజీ వైస్ ఎంపిపి బొంగు జంగయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కంచరకుంట్ల రాంరెడ్డి, మాజీ కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, బండమీది మల్లేశం, సీనియర్ నాయకులు మొగుదాల రమేష్‌గౌడ్, చింతల సాయిలు, రాచకొండ భార్గవ్ తదితరులున్నారు.



## తాగునీటి సౌకర్యం కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి


*చౌటుప్పల్, మే 17 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి గ్రామంలోని 4,5వ వార్డుల్లో తీవ్రమైన మంచినీటి కొరత నెలకొందని, వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆయా వార్డుల ప్రజలు శనివారం మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డిని కలిసి విన్నవించారు. నిత్యం తాగునీటి సరఫరా లేకపోవడంతో ఆయా కాలనీల్లోని ప్రజలు వేసవిలో ఇబ్బందులకు గురౌతున్నారని, వెంటనే నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల ప్రజలు సిలివేరు వెంకటేశం, దాసరి సాయి, సిలివేరు శ్రీకాంత్‌కుమార్, బలికె రాకేష్‌కుమార్, ముత్యాలు, గ్యార సుధాకర్, చీకూరి వెంకటేశం, విగ్నేష్, గాలయ్య తదితరులున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడు మన్నె గోపాల్‌రెడ్డి ఇకలేరు

*సంస్థాన్‌నారాయణపురం, మే 17 ప్రభాతవార్త*



సంస్థాన్ నారాయణపురం మండలం గుడిమల్కాపురంకు చెందిన స్వాతంత్ర్య సమ రయోధులు మన్నె గోపాల్‌రెడ్డి(98) శనివారం మృుబూతి చెందాదు. ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన సేవలను ఈ సందర్బంగా కొనియాడారు. ఆయన మరణం గ్రామానికి తీరనిలోటని పలువరు ఆయన సేవలను కొనియాడారు. ఆయన అంత్యక్రియలు ఆదివారం ఆయన పెద్ద కుమారుడు మన్నె రాజేందర్‌రెడ్డి ఇంటి వద్ద నిర్వహించడం జరుగుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.




## జాతీయ లోక్ అదాలత్ ను జయప్రదం చేయాలి

*దేవరకొండ, మే 17, ప్రభాతవార్త:*



బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు లోక్ అదాలత్ మంచి మార్గమని దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి కె. అనిత అన్నారు. జూన్ 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పై కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు, పోలీస్ అధికారులు, మున్సిపల్, మండల పరిషత్ అధికారులతో శనివారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం వారి అభిప్రాయాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కక్షి దారులు కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవద్దన్నారు. కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ మంచి మార్గమని తెలిపారు. కక్షి దారుల కు అవగాహన కల్పిస్తూ అత్యధిక కేసుల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉమా మహేశ్వర్, ప్రధాన కార్యదర్శి కర్నాటి సురేష్, న్యాయవాదులు ఇంద్ర వరప్రసాద్, రాములు, యాదయ్య, పుష్పలత, శ్రీకాంత్, రాజకుమార్, ఎర్రకృష్ణ, జున్నిద్దయ్య, సంతోష్ కుమార్, సిఐలు, ఎస్సైలు, కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే కృషి అభినందనీయం

### -25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి

*మిర్యాలగూడ, మే 17 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని 25వ వార్డులో నెలకొన్న విద్యుత్, తాగునీటి సమస్య పరిష్కా రంలోమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) కృషి అభినందనీయమని 25వ వార్డు పార్టీ ఇంచార్జి గోదాలజానకీరామ్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానికంగా అయన మాట్లాడుతూ వార్డులో నెలకొన్న విద్యుత్ సమస్యపరిష్కారం కొరకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోగా అయన వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బంది, విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు ప్రజలకు ఎల్ల వ్పుడ వాలంద ుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కొరకు ఎమ్మెల్యే సహకారంతో వాటిని పూర్తి చేసేలా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బందితో పాటు శ్రీనివాస్‌రాథోడ్, పాషా, ఉపేందర్, చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

*ఆత్మకూరు(ఎం) మే 17 ప్రభాతవార్త:*




బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు మిరియాల దామోదర్, కట్ట రమేష్ అన్నారు. శనివారం మండలంలోని కూరెళ్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామంలోని స్వయం సహాయక గ్రూప్ సభ్యులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యుతో పాటు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తారని తెలిపారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రాథమిక పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు అన్ని రకాలుగా వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని అన్నారు. ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలకు దీటుగా100 కు 100 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించారాని తెలిపారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను మన గ్రామంలో నిలబెట్టుకోవాలంటే మీ విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలల కన్నా చక్కటి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అదేవిధంగా ప్రతి సంవత్సరం మా పాఠశాల నుండి గురుకుల పాఠశాలలకు కూడా విద్యార్థులు వెళుతున్నారని అన్నారు. బడిబాట కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి మాజీ చైర్మన్ గడ్డం అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు కోమతం శ్రీను, వేణు, రామానుజమ్మ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా యాత్రని జయప్రదం చేయాలి

*భువనగిరి రూరల్ మే 17 ప్రభాతవార్త:*




సింధూర్ పేరుతో ఉగ్రవాద స్థావరాలను నిర్విఘ్నంగా ధ్వంసం చేసి విజయం సాధించిన భారతదేశ ఆర్మీ త్రివిధ దళాల సైనికులకు మద్దతుగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రను విజయవంతం చేయాలని యాత్ర జిల్లా కన్వీనర్ మాయ దశరథ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కార్యాలయంలో తిరంగా యాత్ర సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాయ దశరథ మాట్లాడుతూ పహాల్గం లో అమాయకులైనటువంటి యాత్రికులను ఉగ్రవాదులు కాల్చి చంపడంతో ఉగ్రవాదులను అంతం చేసే ఉద్దేశంతో భారతదేశ ఆర్మీ త్రివిధ దళాలు ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద స్థావరాలను నిర్విఘ్నంగా ధ్వంసం చేసే క్రమంలో విజయం సాధించిన భారత ఆర్మీ త్రివిధ దళాల సైనికులకు మద్దతుగా పట్టణంలో ఈనెల 20వ తేదీన తిరంగా యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ దేశ సైనికులకు ధైర్యం నింపుతూ వందనం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, పట్నం శ్రీనివాస్, చందా మహేందర్ గుప్తా, అకవరం వైజయంతి, నీలం రమేష్, జనగాం కవిత, ఇండ్ల సత్యవతి, కోళ్ళ బిక్షపతి, నల్లమాస వెంకటేశ్వర్లు, రాళ్లబండి కృష్ణచారి, యాట వెంకటేష్, కొల్లోజుశ్రవణ్ , రావుల సంతోష్ , కట్కమోజు ఉషాకిరణ్ , తాడూరి బాల శంకర్, కొలిచేలిమ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్‌ను పరామర్శించిన ఉషయ్య

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 17*

మండలంలోని కొండపాకన గూడెం గ్రామానికి చెందిన మామిడి సుధాకర్ రెడ్డి ఇటీవల జరిగిన యాక్సిడెంట్ లో చెయ్యి ఫ్రాక్చర్ కావడంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ,మాజీ సర్పంచ్ కొమ్మనబోయిన మల్లేష్ తో కలిసి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షులు చలపతి రెడ్డి, తిరుగుడు యాదయ్య ,వల్కి శంకర్ ,దాసరి శివరాజు ,తిరుగుడు నగేష్ ,రమేష్ రెడ్డి, రవి ,సత్తిరెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ కేర్ హోమియోపతీ ఇంటర్నేషనల్ హాస్పిటల్ ని ప్రారంభించిన డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్

*సూర్యాపేట టౌన్, మే 17, ప్రభాతవార్త:*



సూర్యాపేట జిల్లా ప్రజలకు హోమియోపతీ వైద్య సేవలను అందుబాటులో తీసుకుని రావడం హర్షణీయమని ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్ అన్నారు. డాక్టర్ ప్రణీత్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్త్ కేర్ హోమియోపతీ ఇంటర్నేషనల్ హాస్పిటల్ !! ల్యాబ్ సెంటర్ ను శనివారం నాడు జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్ నందు డాక్టర్ అలుక ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమియోపతీ వైద్యం చాలా ప్రాచీనమైన వైద్యమని, పట్టణ ప్రాంతాలలో హోమియోపతీ వైద్యానికి విశేషమైన ఆదరణ వున్నదని అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ రామమూర్తి, మండవ నిరంజన్, యామా ప్రభాకర్, పొడిశెట్టి శ్రీనివాస్, అల్లాడి సత్యనారాయణ, సందు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రవి కుటుంబానికి 70000 ఫిక్స్ డిపాజిట్ బాండ్స్ అందజేత

*మోత్కూరు ఏప్రిల్ 17 ప్రభాతవార్త*



నిరుపేద కుటుంబానికి చెందిన నల్ల రవి క్యాన్సర్ వ్యాధితో మృతి చెందగా అతని భార్య స్వప్న ఇద్దరు చిన్నారుల కోసం యువరాజ్ యూత్ అసోసియేషన్ మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ ఆధ్వర్యంలో తమ వంతు సహాయంగా శనివారం 70000 ఫిక్స్ డిపాజిట్ బాండ్లను అందజేశారు. యువరాజ్ యూత్ అసోసియేషన్ నిరుపేద కుటుంబానికి చేసిన సహాయాన్ని వాట్సఅప్ గ్రూప్ సభ్యులను పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో యువరాజ్ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు పురుగుల రమేష్, జంగ సతీష్, కోమటి మత్స్య గిరి, జంగ నర్సయ్య, మన మోత్కూరు వాట్సాప్ గ్రూప్ సభ్యులు, కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, కోమటి జనార్ధన్, బొల్లెపల్లి శ్రావణ్, పురుగుల మల్లేష్, గుండు నర్సయ్య, ఇండ్ల రామ్ ప్రసాద్, కడమంచి రమేష్, పంగ యాదగిరి, కన్నెబోయిన సతీశ్, నల్ల నాగయ్య లు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను మాజీ డిసిసిబి చైర్మన్ పరామర్శ

ఆత్మకూరు(ఎం) మే 17 ప్రభాతవార్త: మండలంలోని కొరటికల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చుంచు నర్సయ్య, ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు గట్టు శంకర్ తండ్రి గట్టు బిక్షపతి, మజ్జిగ రాంబాబు తండ్రి మజ్జిగ నర్సయ్య, కదిరే గౌరమ్మ, కల్వల నరేష్ ఇటీవల మరణించగా ఆయా కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని మాజీ ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అలాగే ఇటీవల గాయపడిన బిఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ తండ్రి కందడి నర్సిరెడ్డి, పార్టీ నాయకులు గట్టు అశోక్, జిల్లాల లచ్చిరెడ్డి ని పరామర్శించి శనివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, స్థానిక తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కోరే బిక్షపతి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ, కొరటికల్ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, నాయకులు ఎలిమినేటి యలేందర్, బూడిద వెంకన్న, హైమద్, కదిరే నవీన్, గడ్డం సతీష్, పంజాల రాజు, ఎలిమినేటి మచ్చగిరి, లోడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిబిరాన్ని సందర్శించిన డీఈవో

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన జిల్లా బాల్ భవన్ ఉచిత సమ్మర్ క్యాంప్ ను బాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కోరారు. శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జిల్లా బాల్ భవన్ ఉచిత వేసవి క్యాంప్ ను ఆయన సందర్శించారు. ప్రతి విభాగం కి వెళ్లి స్టూడెంట్స్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఎండాకాలం సెలవులను వృధా చేసుకోకుండా ఏదో ఒక కళను నేర్చుకుని సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి విద్యార్థికి జీవితంలో పనికి వస్తుంది కాబట్టి బాల్ భవన్ లో వున్న నిష్ణాతులు అయిన గురువులచే ఏర్పాటు చేసిన ఈ క్యాంప్ శిక్షణ ద్వారా అందరూ ప్రయోజనం పొందాలని సూచించారు. వేసవిలోనే కాక స్టూడెంట్స్ వీలును బట్టి ఏడాది పొడవునా సాయంత్రం నిరంతరప్రాయంగా జరిగే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్ పి హెడ్మాస్టర్ పద్మ ,బాల్ భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి, సిబ్బంది దాసరి ఎల్లయ్య, సత్యనారాయణ సింగ్, ఉమ, అనిల్, సాయి, వీరు, తదితరులు పాల్గొన్నారు.

## 25న ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 11,17 బాల బాలికల చెస్ సెలక్షన్స్

*సూర్యాపేట టౌన్, మే 17, ప్రభాతవార్త:*



చదరంగంలో ప్రతిభ గల గ్రామీణ పట్టణ క్రీడాకారులను ప్రోత్సహించాలని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25న జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 11, 17 బాల బాలికల చెస్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, కార్యదర్శి ఎల్ సతీష్ కుమార్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో చదరంగంలో పట్టున్న చిన్నారులు ఎంతో మంది ఉన్నప్పటికీ వారికి సరైన వేదిక లభించడం లేదన్నారు. అలాంటి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతిభ కలిగిన చదరంగం క్రీడాకారులు ఈ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ పోటీలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను హైదరాబాదులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడంతో పాటు షీల్డులు, మెడల్స్, ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. వివరాలకు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎల్ సతీష్ కుమార్ సెల్ 9394753343కి సంప్రదించాల్సిందిగా కోరారు.

## రైతుల ధర్నాకు స్పందించిన అధికారులు

వలిగొండ మే 17 ప్రభాతవార్త: మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన రైతులు ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది కలుగుతుందని వలిగొండ మండల కేంద్రంలో ధర్నా నిర్వహించి రాస్తారోకో చేయగా జిల్లా అధికార యంత్రాంగం వెంటనే స్పందించి ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు 28 82 9 బస్తాలు కొనుగోలు చేశాం 27 33 4 బస్తాలు ఎగుమతి చేయడం జరిగింది. 14 95 బస్తాలు కొనుగోలు కేంద్రంలో నిలువ ఉంచాం ఇందులో 600 బస్తాలు అడుగు బాగాన తడిసిపోయాయి తడిసిన బస్తాలు కూడా మిల్లుకు తరలించడం జరుగుతుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రతి గింజ కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులకు భరోసాని ఇచ్చారు. ఇప్పటివరకు 65 మంది రైతులకు ధాన్యం డబ్బులు 19416880 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్షేత్రస్థాయి తనిఖీల్లో పాల్గొన్న అధికారులు డి సి ఎస్ ఓ రాజు , డిటి బాలమణి, ఏఎంసీ నాగేష్, డిపిఎం సునీల్ రెడ్డి, ఏఈఓ సాయి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాన్ని సకాలంలో అందించడంలో డీలర్ల పాత్ర ముఖ్యమైనది

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త మే 17*

శనివారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్లు రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తన డీలర్లకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ విత్తనం విషయంలో డీలర్లు రైతులను ప్రలోభాలకు గురి చేయవద్దని పారదర్శకత పాటించాలని, ఒకవేళ రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విత్తనాల విషయంలో డీలర్ల పై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. డీలర్లు రైతులకు ఇచ్చే విత్తనాలను అవసరమైతే కంప సాగర్ లాంటి వ్యవసాయ పరిశోధన కేంద్రాలలో తనిఖీ చేయించుకోవాలని, వాటి నాణ్యతను పరీక్షలు చేయించుకోవాలన్నారు రైతులు కూడా వారు పొందిన విత్తనాలను పరీక్షి ంచుకోవాలన్నారు. విత్తన డీలర్లు తప్పనిసరిగా షాపు ముందు ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకు విత్తనాలను అమ్మే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, ఖచ్చితంగా ఎంఆర్పి ధరకే విత్తనాలను ఆమ్మాలని చెప్పారు. అలాగే నకిలీ విత్తనాలను, ఇతర ప్రాంతాల నుండి వచ్చి విత్తనాలను అమ్మేవారిని ప్రోత్సహించవద్దని, రైతులకు విత్తనాలను అందించడంలో ఒక డీలర్ గా కాకుండా, సాటి మనిషిగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు. కోరమండల్ ఎరువుల కంపెనీ సహకారంతో ఈ పాస్ యంత్రాలు అందజేస్తున్నందున కోర మండల్ కంపెనీ టెక్నికల్ స్టాఫ్ ను పెంచాలని, ఎక్కడైనా సమస్యలు వస్తే వెంటనే సమస్యను అధిగమించే విధంగా కృషి చేయాలని తెలిపారు.విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించడం వల్ల శాస్త్రీయ పద్ధతిలో, పారదర్శకంగా రైతులు విత్తనాలు పొందేందుకు అవకాశాలు ఏర్పడతాయని చెప్పారు. విత్తనాలకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆమె వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ రబీ సీజన్లో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యాన్ని పండించిన రెండవ జిల్లాగా నల్గొండ నిలిచిందని ,



వ్యవసాయ, ఇరిగేషన్, అనుబంధ శాఖలు, డీలర్ల సహకారంతోనే ఇది సాధ్యమైందని కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఈ రబి సీజన్లో 5 లక్షల 57 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయగా, ఇప్పటివరకు 5 లక్షల 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ మాట్లాడుతూ వచ్చే వానకాలం జిల్లాల్లో 11 లక్షల ఎకరాలు సాగు అవుతుందని అంచనా వేయడం జరిగిందని, 5 లక్షల ఎకరాలలో వరి ,5 లక్షల 40 వేల ఎకరాలలో పత్తి, పండించే అవకాశాలు ఉన్నాయని, అయితే వరితోపాటు, ఇతర పంటలను సాగు చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని, ప్రత్యేకించి 20 వేల ఎకరాలలో కంది సాగు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని డీలర్లు సరైన విత్తనాలను, నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించాలని కోరారు. ఈ సీజన్ నుండి ఎరువులన్నింటిని ఈ పాస్ యంత్రం ద్వారా ఇవ్వడం జరుగుతుందని, కోరమండల్ ఫర్టిలైజర్ సహకారంతో జిల్లాలోని 973 మంది విత్తన డీలర్లకు ఈ పాస్ యంత్రాలను అందజేయనున్నామని తెలిపారు. కోరమండల్ ఎరువుల కంపెనీ సిజిఎం వెంకటేశ్వర్లు, విత్తన డీలర్ల సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, రామ్మూర్తి,రవి, రాజేందర్,హర్ష, తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వంద మంది విత్తన డీలర్లకు ఈ పాస్ యంత్రాలను పంపిణీ చేశారు

# సీఎంఆర్ బియ్యాన్ని డెలివరీ చేసి జిల్లాను అగ్ర స్థానంలో ఉంచాలి

*భువనగిరి, మే 17 ప్రభాతవార్త:*



సీఎంఆర్ బియ్యం డెలివరీ వేగవంతం చేసి జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలనిజిల్లా అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి రైస్ మిల్లర్లకు సూచించారు. శనివారం జిల్లాలో కలెక్టర్ కార్యాలయంతో ఎఫ్సీఐ అధికారులు, సివిల్ సప్లై అధికారులు,రైస్ మిల్లర్ల సమావేశంలో అదనపు కలెక్టర్ సిఎంఆర్ రైస్ ధాన్యం సేకరణ వంటి పలు అంశాలపై సమగ్రంగా సమీక్షి ంచారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం సేకరముమ్మరంగా జరుగుతున్నందున అదే స్థాయిలో మిల్లర్లు కూడా సీఎంఆర్ అందజేయడంలో తగిన పాత్రపోషించాలన్నారు. జిల్లా లో మిల్లర్లు దిగుమతి చేసుకున్న ధాన్యానికి గాను బియ్యం రవాణాను వేగవంతంచేయడానికి ఎఫ్.సి.ఐ. అధికారులు తగినన్ని గోదాములు ఏర్పాటు చేసి జిల్లా యంత్రాంగానికి సహకరించాలనిసూచించారు. ఎఫ్.సి.ఐ గోదాములలో దిగుమతి సమస్య తలెత్తకుండా సరిపడుహమాలీలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగా మిల్లర్లు కూడా బియ్యం డెలివరీని వేగవంతం చేసిన ఎడల ఇంకా వచ్చే దాన్యానికి తగినంస్థలం ఏర్పడుతుందని సూచించారు.ఎవరైనా మిల్లర్లు ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేస్తే వారిపై తగినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా మిల్లర్లు మాట్లాడుతూ తగినన్ని గోదాములు ఏర్పాటు చేసిజిల్లాకు సరిపడు రైల్వే వేగన్లు ఏర్పాటు చేసినట్లయితే తాము నవంబర్ నెల నాటికి సుమారు 3 లక్షల మెట్రిక్టన్నుల బియ్యాన్ని ప్రభుత్వానికి అందజేస్తామని తెలియజేశారు.అదనపు కలెక్టర్ గారి ఛాంబర్ లో జరిగిన ఈ సమావేశంలో ఎఫ్ సి ఐ ఏరియా మేనేజర్ శ్రీ సువిస్కుమార్, పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ డి. హరికృష్ణ , మిల్లర్లు కోట మల్లారెడ్డి గౌడశెట్టి అశోక్ జంగారెడ్డి తదితరులు హాజరయ్యారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం పేరుతో దోపిడీ

*ఆత్మకూరు(ఎం) మే 17 ప్రభాతవార్త:*



రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకుందామని కొనుగోలు కేంద్రాలకు వస్తే తూకం వేయడంలో జప్యం చేస్తూ తూకం పేరుతో దోపిడికి పాల్పడుతున్నారని పారా లీగల్ వాలంటరీలు కానుగంటి శ్రీశైలం, కొరుమేటి యాదయ్య అన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి ఆదేశానుసారం మండలంలోని ఆధునిక వ్యవసాయ మార్కెట్ గోదామును శనివారం ఆకస్మికంగా సందర్శించారు. రైతు ఆరుగాలం కష్టపడి రైతు పంట పండిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన రైతు ధాన్యం అమ్ముకోవడానికి మార్కెట్ కి వెళితే తూకం పేరుతో దోపిడీకి గురి చేస్తున్నారు. ప్రతి గోనె సంచిలో 40 కిలోల ధాన్యం నింపుతున్నారు. అయితే సంచి బరువును నిర్ణయించాల్సి ఉండగా అందుకోసం 40.650 కిలోల ధాన్యం తూకం వేయాల్సి ఉంటుంది. కానీ కొనుగోలు కేంద్రాల్లో దాదాపు 41.50 కేజీల వరకు ధాన్యం తూకం వేస్తున్నారు. కానీ 40.650 కిలోల తూకం వేసినట్లు మాత్రమే అధికారులు రికార్డుల్లో నమోదు చేసి రైతుకు రసీదు అందజేస్తున్నారు. అంటే దాదాపు ధాన్యం బ్యాగ్ కు 2 నుంచి 3 కిలోల ధాన్యాన్ని తూకం పేరుతో నొక్కేస్తున్నట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. తూకం వేయాల్సిధాన్యం కంటే అదనంగా తూకం వేయడాన్ని నిర్వాహకులు పి సంధ్యారాణి ని అడిగి ప్రశ్నించారు. అలాగే రైతులు నష్టపోతున్న తీరును,హమాలీ చార్జీలు రూ.49 రూపాయలు వసూలు చేస్తున్నారని నిర్వాహకులను నిలదీశారు. అయితే అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తాగునీటి వసతులు కల్పిస్తూ, ఎలాంటి అవినీతి అక్రమాలకు చోటు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నామని చేస్తున్నప్పటికీ అదంతా మాటలు వరకే ఉంది తప్ప ఆచరణలో రైతులకు అనుకూలంగా ఎక్కడ జరగట్లేదని విమర్శలున్నాయని తెలిపారు. ధాన్యం తరలించేందుకు లారీలు అదనంగా పంపించి తొందరగా దిగుమతి చేయాలని మిల్లర్ల యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడి రైతులకు జరిగే నష్టాన్ని గమనించి వారికి తెలియజేశారు. దీనిపై పూర్తి వివరాలతో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారికి నివేదిక అందజేస్తున్నట్లు తెలిపారు.

# వేణుగోపాలునికి వార్షిక బ్రహ్మోత్సవాలు

*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 17*

మండల కేంద్రంలోని శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 19 నుండి స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన చైర్మన్ దోసపాటి ప్రసాద్, కమిటి సభ్యులు తెలిపారు.ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం 10గం"లకు విష్ణు, లలిత భజన కార్యక్రమం, ఉదయం 11:30 గం" నిమిషాలకు వార్షిక బ్రహ్మోత్సవ కళ్యాణ మహోత్సవం,అనంతరం స్వామివారి వాహనసేవ, తీర్థప్రసాద గోష్టి నిర్వహించబడును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.కళ్యాణం పై కూర్చునే భక్తులు, ఉత్సవాలకు సహకరించాలనుకునే దాతలు తమ వివరాలను చరవాణి నంబర్లు 8978991500, 9949034526 ద్వారా కమిటీ సభ్యులకు తెలపాలని మనవి చేశారు.

# సుద్దాలకు శుభాకాంక్షలు తెలిపిన నేస్తం

*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 17*

పాలుతాగే పసి పిలగాడిలాగే ఉరకలెత్తే ఉత్సాహంతో పనిచేస్తూ దశాబ్దాలుగా కలంతో పాటలతో సామాజిక స్ఫూర్తిని వెదజల్లుతు గాయాల గేయాన్ని విరచించిన పాటతో మాటల తూటా సుద్దాల అశోక్ తేజ పుట్టినరోజు సందర్భంగా శనివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు నేస్తం స్వచ్ఛంద సంస్థ సభ్యులు. నేస్తం సంస్థ విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పిస్తున్న కార్యక్రమలకు సంబంధింత కొత్త బ్రోచర్ ను అందజేసి శాలువాతో సత్కారించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా॥టీజీ లింగం గౌడ్.ఆయన వెంట సంస్థ సభ్యులు గండి సృజన్, రాజ్యలక్ష్మి, రాజశేఖర్, నాగచారి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



# వైద్యానికి అండగా ఆపద్బాంధవ

*నార్కట్పల్లి ప్రభాతవార్త మే 17*

ఆపద్బాంధవ్ ఫౌండేషన్కు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ ద్వారా ప్రతి నెల ఒకరికి వైద్య ఖర్చులు అందించి అభయ హస్తాన్ని అందిస్తూ అండగా నిలుస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా మే నెలకు సంబందించి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్న మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామానికి చెందిన యాకుబ్ అమీనబిల 11 సంవత్సరాల కూతురు ఆష్మకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.33000ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఫౌండేషన్ జనరల్ సెక్రటరి జక్కల స్వప్న యాదవ్, ట్రెజరర్ శ్రీకాంత్ చారి, నల్గొండ టాక్స్‌మెన్ అర్జున్లు ఆర్థిక సహాయాన్ని చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు.



# రాష్టం సుభిక్షంగా ఉండాలని పూజలు

*నార్కట్పల్లి ప్రభాతవర్తా మే 17*



తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించి కేసీఆర్ కట్టించిన కాళేశ్వరం ప్రాజెక్టు ముందు తరాలకు గొప్ప బహుమతి అన్నారు బిఆర్ఎస్ నాయకులు.శనివారం సరస్వతి నదిపుష్కరాలు సందర్భంగా కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమంలో పుష్కర స్నానం చేసి తదనంతరం కాళేశ్వరం ముక్తేశ్వర దేవాలయ దర్శనం చేసుకొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రెగ్గట్టే మల్లికార్జున్ రెడ్డి , నల్లగొండ పట్టణ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్ , రేగట్టే. మహేందర్ రెడ్డి దంపతులు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్ని శుభాలు చేకూరాలని, రైతులు , ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.